

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

పల్నాడు జిల్లా వార్తలు



బుధవారం 9 జూలై 2025



శ్రీశైలం బ్యారేజ్ నుంచి విడుదలవుతున్న నీరు

కృష్ణమ్మ పరుగులు

శ్రీశైలం నుంచి లక్షన్నర క్యూసెక్కుల నీరు విడుదల

- సాగర్ జలాశయానికి భారీగా వరద
- గణనీయంగా పెరగనున్న నీటి మట్టం
- ఖరీఫ్ పంటల సాగుకు అనుకూలం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

కృష్ణానది పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో జలాశయాలకు వరద పోటెత్తుతోంది. శ్రీశైలం జలాశయం నిండు కుండలా మారింది. ప్రాజెక్ట్ నాలుగు గేట్లు తెరచి నాగార్జున సాగర్ జలాశయానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం నీటిని విడుదల చేశారు. విద్యుదుత్పత్తి గేట్లు తెరచి దాదాపు లక్షన్నర కూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ జలశయానికి కూడా భారీగా వరద వస్తోంది. దీంతో గణనీయంగా సాగర్‌లో కూడా నీటి నిల్వలు పెరగనున్నాయి. వారం రోజుల్లో 125 టీఎంసీల వరకు నీరు వస్తుందని జలవనరుల శాఖ అంచనా వేస్తోంది.

ఆయకట్టు రైతుల్లో ఆనందం

సాగర్‌కు కృష్ణమ్మ సవ్వడితో అన్నదాల్లో ఆనందం నెలకొంది. వరద నీరు పోటెత్తుండటంతో కుడి కాలువ అయకట్టు సాగుకు అనుకూల పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రస్తుతం వరి సాగుకు రైతులు సిద్ధమ వుతున్నారు. శ్రీశైలం జలాశయంలోకి 1,73,351 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. శ్రీశైలంలో 215.81 టీఎంసీలకు గాను నీటి నిల్వ 195.39 టీఎంసీలకు చేరింది. శ్రీశైలం జలాశయానికి ఇదే స్థాయిలో వరద మూడు రోజులు కొనసాగుతుందని జలవనరుల శాఖ అంచనా వేస్తోంది. ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల, తుంగభద్ర జలాశయాల నుంచి భారీగా వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్‌లో కూడా నీటి నిల్వ ఆశాజనకంగా ఉంది. సాగర్‌లో గతవారం రోజుల్లో 31 టీఎంసీల నీటి నిల్వ పెరిగింది. సాగర్ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా మంగళవారం సాయంత్రానికి 169 టీఎంసీలకు చేరింది.

పీ-4తో పేదరికం నిర్మూలించాలి

- ఎంపీ, ఎమ్మెల్యేలు మార్గదర్శులు కావాలి
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్

నరసరావుపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబునాయుడి మానసపుత్రిక పీ-4 ద్వారా జిల్లాలో పేదరికం నిర్మూలనలో అందరూ భాగమవ్వాలని ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో మంగళవారం జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేలు, ఎంపీ, అధికారులు, పారిశ్రామికవేత్తలు పీ-4లో మార్గదర్శకులుగా నమోదు చేసుకోవాల న్నారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుం బాలను వృద్ధి పథంలో నడిపించేందుకు మార్గదర్శకులు సహకరిం చాలన్నారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల ఎంపికలో ఎంపీ, ఎమ్మెల్యేలు కీలక భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. అర్హత ఉన్నా గ్యాస్ సబ్సిడీ, తల్లికి వందనం లబ్ధి పొందని కుటుంబాలను గుర్తించి వారికి ఆయా పథకాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ఆదాయం పెంచే ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను అరికట్టేందుకు ఉత్పత్తిదారులపై కఠినంగా వ్యవహరించాలన్నారు. నరసరావుపేట, సత్తెనపల్లి డంపింగ్ యార్డుల్లోని చెత్తను పూర్తిగా తొలగించాలన్నారు. నియోజకవర్గానికి 10,000 కుటుంబాలకు సూర్యఘర్ ద్వారా సోలార్ విద్యుత్ అమర్చాలన్నారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గ స్థాయిలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అరుణ్‌బాబు కోరారు. సమావేశంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, భాష్యం ప్రవీణ్, జేసీ సూరజ్‌ధనుంజయ్, డీఆర్వో మురళి, ఆర్డీవోలు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మంత్రి గొట్టిపాటి, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు కన్నా, జూలకంటి, భాష్యం ప్రవీణ్



మరో ఐదు అన్న క్యాంటీన్లు!

- ఒక్కోటి రూ.61 లక్షలతో నిర్మాణం
- రూ.3.05 కోట్లు నిధుల విడుదల
- అక్టోబరు 2న ప్రారంభించడమే లక్ష్యం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

అన్న క్యాంటీన్‌లు పేదల కడుపు నింపుతున్నాయి. పట్టణాలకే పరిమితమైన క్యాంటీన్‌లను మండల కేంద్రాలకు ప్రభుత్వం విస్తరిస్తోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మరో ఐదు క్యాంటీన్‌ల నిర్మాణం చేపడుతోంది. ఒక్కొక్క క్యాంటీన్ రూ.61 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నారు. క్యాంటీన్ భవనాలు, ఫర్నీచర్ తదతర వసతులకు రూ.3.05 కోట్లు నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయింది. అక్టోబరు 2న కొత్త క్యాంటీన్‌లు ప్రారంభిం చాలని ప్రభుత్వం సంకల్పించింది. పబ్లిక్ హెల్త్‌శాఖ పనులు నిర్వహిస్తోంది.

స్థల కేటాయింపు పూర్తి

పల్నాడు జిల్లాలోని అమరావతిలో, గుంటూరు జిల్లాలోని ప్రత్తిపాడు, ఫిరంగిపురం, దుగ్గిరాల, బాపట్ల జిల్లాలోని భట్టిప్రోలులో కొత్తగా అన్న క్యాంటీన్‌ల నిర్మాణం చేపడుతున్నారు. ఒక్క ఫిరంగిపు రం మినహా మిగతా నాలుగు చోట్ల స్థల కేటాయింపు ప్రక్రియ పూర్తయింది. స్థలాలను పబ్లిక్ హెల్త్ శాఖకు అప్పగించారు. పట్టణాల్లో ఈ శాఖ ఆధ్వర్యంలోనే క్యాంటీన్‌లను నిర్మించారు. మండల కేంద్రాల్లో కూడా అన్న క్యాంటీన్‌లు ఏర్పాటు చేస్తామని పేదలకు ఇచ్చిన ఎన్నికల హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. పట్టణాల తరహాలోనే ఈ ఐదు చోట్ల క్యాంటీన్‌లు ప్రారంభించి రుచికరమైన భోజనం, అల్పాహారం రూ.5 కే పేదలకు అందిస్తారు. రోజుకు రూ.15 చెల్లిస్తే.. మరో 2,500 మంది పేదలకు ఆహారం అందించేందుకు ప్రభుత్వ చురుగ్గా ఏర్పాట్లు చేస్తోంది.

సొసైటీలకు.. త్రిసభ్య కమిటీలు

- ఒక్కో సొసైటీకి చైర్‌పర్సన్.. ఇద్దరు సభ్యులు
- ఎమ్మెల్యేలు పంపిన పేర్లను ఆమోదించిన ప్రభుత్వం
- మూడు జిల్లాల్లో 93 సొసైటీల్లో 279 మందికి పదవులు



అన్నవరం సొసైటీ కార్యాలయం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల(పీఏసీఎస్) పాలక వర్గాలుగా త్రిసభ్య కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. కొన్ని నెలల తరబడి చేస్తున్న కసరత్తు ఎట్టకేలకు ఒక కొలిక్కివచ్చింది. గత నెలలో సొసైటీల నిర్వహణ బాధ్యతలను అధికారులకు ప్రభుత్వం అప్పగించిన విషయం తెలిసిందే. దీంతో ఇప్పట్లో సహకార ఎన్నికలు లేవని రైతులు నిరాశ చెందారు. పైగా వైసీపీ హయాంలో ప్రవేశపెట్టిన త్రిసభ్య కమిటీలపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో రైతు నేతల్లో అసంతృప్తి వ్యక్తమైంది. ఈ క్రమంలో సొసైటీల్లో అధికారుల పాలన ఈ నెల 30తో ముగియనున్నది. దీంతో త్రిసభ్య కమిటీల నియామకానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పైగా ఆయా కమిటీల్లో పలువురికి పదవులు దక్కడంతో నేతల్లో హర్షం వ్యక్తమవుతోంది. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో తొలివిడతలో 93 సొసైటీలకు కమిటీలను నియమించింది.

ఉత్తర్వులు విడుదల చేసిన ప్రభుత్వం

సొసైటీల వారీగా త్రిసభ్య కమిటీల కోసం ఎమ్మెల్యేలు పంపిన పేర్లకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. దీంతో ఈ నెల 30నే త్రిసభ్య కమిటీలు సొసైటీల బాధ్యతలు స్వీకరించనున్నాయి. సహకార సంఘాలకు చివరగా 2013లో ఎన్నికలు జరిగాయి. ఆ పాలక వర్గాలనే 2019 వరకు పొడిగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం సొసైటీలకు ఎన్నికలు నిర్వహి స్తారని రైతులు ఆశించారు. అయితే సభ్యుల గుర్తింపు ప్రక్రియలో జాప్యం జరుగుతుంది. దీంతో కొత్త ఓటర్ల జాబితాలు రూపొందించే వరకు త్రిసభ్య పాలనకు ప్రభుత్వం మొగ్గు చూపింది.

279 మందికి పదవులు..

ఒక్కో సొసైటీలో చైర్‌పర్సన్‌తో ఇద్దరు సభ్యులు ఉంటారు. ఈ ప్రకారం మూడు జిల్లాల పరిధిలో తొలివిడతలో 279 మంది కూటమి నేతలను పదవులు వరించాయి. పల్నాడు జిల్లాలో 36 సొసైటీలకు నామినేటెడ్ కమిటీలను ప్రభుత్వం నియమించింది. గుంటూరు జిల్లా పరిధిలో 7, బాపట్ల జిల్లా పరిధిలో 50 సొసైటీలకు త్రిసభ్య కమిటీలను నియమించింది.

నాడు నిర్వీర్యం..

సహకార రంగాన్ని వైసీపీ పాలకులు నిర్వీర్యం చేశారు. సహకార సంఘాల్లో నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ కార్యకర్తలను సభ్యులుగా చేర్చారు. దీంతో సొసైటీలు రాజకీయ కేంద్రాలుగా మారిపోయాయి. సహకార రంగాన్ని ఆ పార్టీ నేతలు ఐదేళ్ల దోచేశారు. నాబార్డు ద్వారా వచ్చిన నిధుల్ని కూడా పంచుకుతిన్నారు. రూ.లక్షల్లో స్కాంలు జరిగినట్లు (మిగతా 6వ పేజీలో)

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- తొలి అడుగులో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

బెల్లంకొండ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం మంగళవారం మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో జరిగింది. తొలుత ఎన్టీఆర్, ఓర్చు రాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గడపగడపకు తిరుగుతూ ఏడాది పాలనలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని నేతలు ప్రజలకు వివరించారు. పింఛన్, రేషన్ కార్డుల కోసం ప్రశ్నించగా వీలైనంత త్వరలోనే ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను కూడా అమలు చేశామని ఎంపీ తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పదేళ్ల కూటమి అధికారంలో ఉండాలన్నారు. ఎమ్మెల్యే బాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ ఏడాదిలోనే 80 శాతం హామీలను సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఒక్క విద్యార్థికి మాత్రమే అమ్మఒడి నగదు జమ చేయగా, తాము ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే వారందరికీ తల్లికి వందనం నగదు ఇచ్చామన్నారు. నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలను నాలుగేళ్లలో అభివృద్ధి చేస్తామన్నారు. రూ.20 లక్షలు చొప్పున పాపాయపాలెం, చంద్రాజుపాలెం, బెల్లంకొండ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డు మాజీ ఛైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్‌షరీఫ్, పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, టీడీపీ నాయకులు అక్కల వెంకట రామిరెడ్డి, వెన్నా సీతారామిరెడ్డి, గుంజా గంగారావు, గుడిసె కొండయ్య, ఆసుల జగన్, పీఎస్‌కే రసూల్, ఓర్చు ఆనంద్, ఓర్చు రాంబాబు, గుంజా శివ, శ్రీనివాసరావు, వెంకటాయపాలెం సర్పంచ్ శ్రీనివాసనాయక్, ముండ్ల బిక్షం, ముద్దా చిన మంగయ్య, ఇబ్రహీం, సుభాని, ఎన్ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



చంద్రాజుపాలెం గ్రామంలో అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రవీణ్

పండ్ల తోటల సాగుపై ఆసక్తి పెంచుకోవాలి

- ప్రభుత్వ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ అరుణ్‌బాబు

నరసరావుపేట రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని రైతులందరూ సాధారణంగా పండించే పంటలతో పాటుగా పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి పెంచుకోవాలని కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. నరసరావుపేట మండలం ఉప్పలపాడులో రైతు రావి ఏడుకొండలుకు చెందిన పొలంలో మామిడి మొక్కలు నాటే కార్యక్రమాన్ని కలెక్టర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్ల తోటల పెంపకంపై ప్రభుత్వం భారీగా ఇస్తోన్న రాయితీ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఉపాధి హామీ పథకంలో రైతులు పండ్ల తోటల పెంపకం చేపట్టాలన్నారు. జిల్లాలో 600 ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేయాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణకుమారి, తహసీల్దారు వేణుగోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.



మొక్క నాటి నీరు పోస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

స్పీడ్ పోస్ట్‌లో విద్యార్థులకు సర్టిఫికెట్లు

నరసరావుపేట టౌన్, జూలై 8 (ఆంధ్రప్రదేశ్): సార్వత్రిక విద్యాపీఠం ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాస్, మైగ్రేషన్, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లను స్పీడ్‌పోస్ట్‌లో పంపినట్లు డీఈవో చంద్రకళ తెలిపారు. ఆన్‌లైన్ అడ్మిషన్ సమయంలో నిక్షిప్తం చేసిన చిరునామాకు పబ్లిక్ పరీ క్షల్లో ఉత్తీర్ణులైన అభ్యాసకులందరికీ సర్టిఫికెట్లు పంపామన్నారు. ట్రాకిం గ్ నిమి త్తం స్పీడ్ పోస్ట్ నంబరు, చిరునామా, ఏపీ ఓపెన్ వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు డాట్ ఏపీ ఓపెన్‌స్కూల్.ఏపీ. జీవోవీ డాట్ ఇన్‌లో పోస్ట్ చేశామ న్నారు. అభ్యాసకులు వివరాలను వెబ్‌సైట్ నుంచి పొందవచ్చన్నారు. స్థానిక పోస్టాఫీస్‌లో స్పీడ్‌పోస్ట్ నంబరుతో మరిన్ని వివరాలు తెలుసు కోవచ్చన్నారు.

రైల్వే భద్రతపై నిర్లక్ష్యం



- దొంగలకు స్థావరంగా తుమ్మలచెరువు - పొందుగుల పరిసరాలు
- తరచూ దోపిడీలు జరుగుతున్నా సిబ్బందిని పెంచని అధికారులు

దాచేపల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): సిగ్నళ్లను ట్యాంపర్ చేసి రైళ్లను ఆపి దోపిడీలు, ప్రయాణికుల్లా ఎక్కి రైళ్లను ఆపి చోరీలు తరచూ జరుగుతున్నా రైల్వే అధికారులు నిర్లక్ష్యం వీడటంలేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తుమ్మలచెరువు - పొందుగుల రైల్వేస్టేషన్ల మధ్య సుమారు 12 కిలో మీటర్ల దూరం ఉండగా ఈ ప్రాంతంలో తరచూ దొంగతనాలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో రైళ్లపై రాళ్ల విసరడం, ప్రయాణికుల నుంచి బంగారు వస్తువులు అపహరణలు జరుగుతున్నాయి. జూన్ 29న తెల్లవారు జామున తుమ్మలచెరువు సమీపంలో విశాఖ ఎక్స్‌ప్రెస్‌పై కొంత మంది రాళ్లు విసరడమే కాక, సిగ్నల్‌ను ఏమార్చే ప్రయత్నం చేయగా పోలీసులు గాలిలోకి కాల్పులు జర పాల్సి వచ్చింది. ఇవేకాకుండా గతంలో కూడా డెల్టా ఎక్స్‌ప్రెస్, విశాఖ టూ చర్లపల్లి స్పెషల్ ట్రైన్‌పై కూడా దాడి చేసి దొంగతనాలకు ప్రయత్నాలు చేశారు. తుమ్మలచెరువు నుంచి పొందు గుల వరకు సింగల్ లైన్ కాగా మైదానంగా ఉన్న ఈ ప్రాంతం దొంగతనా లకు అనువుగా ఉంది. రాష్ట్ర రహ దారి కూడా రైల్వే లైన్‌కు అత్యంత సమీపంలో ఉంది. దీంతో ఈ ప్రాం తాన్ని ఎంచుకున్న దొంగలు రైళ్లలో చోరీలకు పాల్పడి పారిపోతున్నారు. నడికూడి రైల్వే స్టేషన్‌లో టిక్కెట్ల రూపంలో నిత్యం రూ.లక్షకు పైగా ఆదాయం వస్తుంది. పైగా ప్రధాన ఎక్స్‌ప్రెస్‌లతో పాటు పాసింజర్ రైళ్ల రాక పోకలు జరుగుతుంటాయి. స్టేషన్‌లో ఎస్ఐ, ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లు, 18 మంది కానిస్టేబుళ్లకు ప్రస్తుతం ఎస్ఐ, ఒక కానిస్టేబుల్, ఒక ఉమెన్ కానిస్టేబుల్ మాత్రమే ఉన్నారు. ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ గుంటూరు డీఎస్పీ కార్యాలయంలో పని చేస్తున్నారు. దొంగతనాలు తరచుగా జరిగే నడికూడి స్టేషన్‌లో పూర్తి స్థాయిలో భద్రత లేక పోవడంపై ప్రయాణికులు ఆందోళన చెం దుతున్నారు.



నడికూడి స్టేషన్‌లోని పోలీసు స్టేషన్

ఫ్రీ బస్సులను సిద్ధం చేయాలి

- నరసరావుపేట డిపోలో డీపీటీవో అజితకుమారి

నరసరావుపేట టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మహిళలు వచ్చే నెల 15 నుంచి ఉచితంగా ప్రయా ణించడానికి బస్సులను సిద్ధం చేయాలని డీపీటీవో అజిత కుమారి ఆర్టీసీ అధికారులకు సూచించారు. మంగళవారం నరసరావుపేట ఆర్టీసీ గ్యారేజీని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్రీ బస్సులను సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన స్పేర్ పార్టులను తెప్పిం చుకుని సిద్ధం చేయాలని చెప్పారు. ఎటువంటి బ్రేక్‌డౌన్ కాకుండా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. గ్యారేజ్ సిబ్బంది డీపీటీవో అజిత కుమారిని స న్మానించారు. అనంతరం బస్సును తనిఖీ చేసి, గ్యారేజ్ కార్మికులతో కలిసి రోడ్ టెస్ట్‌లో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్ టెస్ట్‌కు ఆర్టీసీ సిబ్బందితో కలిసి వెళుతున్న డీపీటీవో అజితకుమారి తదితరులు

పోలీసుల ఆరోగ్యంతోనే సమాజ ఆరోగ్యం

- సిబ్బంది ఆరోగ్య శిబిరంలో ఎస్పీ శ్రీనివాసరావు

నరసరావుపేట లీగల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): పోలీసుల ఆరోగ్యం సమాజ ఆరోగ్యానికి ప్రతిబింబంలాం టిదని ఎస్పీ కంచి శ్రీనివాసరావు తెలిపారు. పోలీసులు శారీరకం గా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు ప్రజలకు సమర్థంగా సేవలు అందిం చగలరన్నారు. జిల్లా పోలీస్ కార్యాల యంలో మంగళవారం ఆరోగ్య శిబి రాన్ని ఏర్పాటు చేసి పోలీసు సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వృత్తిపరమైన ఒత్తిడి, నిద్రలేమి, అధిక శారీరక శ్రమ వంటి అంశాలు పోలీసు సిబ్బంది ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఈ తరహా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగిస్తామన్నారు. ఉచిత వైద్య శిబిరం 18వ తేదీ వరకు నిర్వహి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యు లు, సిబ్బంది, పోలీసు శాఖ వైద్యురాలు డాక్టర్ ఎస్.వాసవి పాల్గొన్నారు.



పోలీసులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఆల్ ఇన్ వన్.. రైల్‌వన్!
- రైల్వే సేవలన్నీ రైల్‌వన్ యాప్‌లోకి..
- రిజర్వుడ్, అన్‌రిజర్వుడ్, ప్లాట్‌ఫాం టిక్కెట్ బుకింగ్ సదుపాయం
- పీఎన్ఆర్ స్థితి, కోచ్ పొజిషన్ వంటి సర్వీసులెన్నో..
- ఫుడ్ కూడా ఆర్డర్ చేసే అవకాశం

ఇక సూపర్ ఫాస్ట్‌గా శబరి
- రైల్వేబోర్డు ఆమోదం, మారనున్న కాలమానం
- కొద్ది రోజుల్లోనే అమలులోకి

తెలుగు భాషను సుసంపన్నం చేసే సంస్కృతి రావాలి
ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమి చైర్మన్ ఆలపాటి సురేష్

పొయ్యిపై సలసల.. ఆరోగ్యం విలవిల
- పదే పదే కాగుతున్న నూనెతో ఆరోగ్యానికి చేటు
- తనిఖీలు చేయని ఆహార నియంత్రణ అధికారులు

8

సీఆర్డీఏ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

తుళ్లూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): ప్రజా రాజధాని అమరావతిలో ఏపీ సీఆర్డీఏ సౌజన్యంతో బసవతారకం ఇండో అమెరికన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం , ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు జరగనున్నాయన్నాయి. గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు తుళ్లూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెసీ)లో.. ఈ నెల 11న ఉదయం యర్రబాలెంలోని అర్బన్ హెల్త్ సెంటర్(యుహెచ్‌సీ)లో ఈ శిబిరాలు నిర్వహించనున్నట్లు సీఆర్డీఏ కమిషర్ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటలో పేర్కొంది. రాజధాని అమరావతి పరిసర ప్రాంతాల ప్రజలు వైద్య సేవలు వినియోగించుకోవాలని తెలిపింది. పూర్తి వివరాలకు సీఆర్డీఏ ఫెసిలిటేటర్ లేదా 79819 25147 నంబరుకు సంప్రదించవచ్చని పేర్కొంది.

నేటి నుంచి డైట్ సెట్.. వెబ్ కౌన్సెలింగ్

గుంటూరు(విద్య),జూలై 8(ఆంధ్రజ్యోతి): డైట్ సెట్ అర్హత సాధించిన అభ్యర్థులు బుధవారం నుంచి ఈ నెల 12వ తేదీ వరకు జరగనున్న వెబ్ కౌన్సెలింగ్‌లో పాల్గొనాలని డీఈఓ సీవీ రేణుక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 13 నుంచి 16వ తేదీ వరకు సీట్ల కేటాయింపు, 17 నుంచి 22వ తేదీ వరకు డైట్ కళాశాలల్లో సర్టిఫికెట్ల పరిశీలన, 25 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు.

మైనార్టీ జూనియర్ కళాశాలలో.. ప్రవేశాలకు ఆహ్వానం

గుంటూరు (విద్య) జూలై 8(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరంలోని నందివెలుగు రోడ్డులో ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సాంబశివరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బైపీసీలో 20, సీఈసీలో 15 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు కళాశాలలో సంప్రదించాలని పేర్కొన్నారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

మాచర్ల రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం మంగళవారం నాటికి 531.90 అడుగులు ఉంది. ఇది 171.87 టీఎంసీలకు సమానం. ఎడమ కాలువ ద్వారా 3090, ఎస్ఎల్‌బీసీ 1500, మొత్తం ఔట్ ఫ్లో 4590 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి సాగర్‌కు ఇన్ ఫ్లో 1,14,146 క్యూసెకులు వచ్చి చేరుతోంది.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో మంగళవారం 15.21 టీఎంసీల నీటి నిల్వ ఉంద పవర్ జనరేషన్ ద్వారా 6,600, లీకుల ద్వారా 400, మొత్తం 7 వేల క్యూసెక్కుల దిగువ కృష్ణకు విడుదల అవుతోంది.

సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

▸▸ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల నిరసన



కలెక్టరేట్ ఎదుట విశ్రాంత ఉద్యోగుల నిరసన

గుంటూరు (తూర్పు), జూలై 8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు వర్తింపు చేయాలని ఏపీఎస్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.గంగధారరావు మంగళవారం డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరసనల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులకు రేషన్ కార్డు, పింఛన్ అమలు చేయాలని కోరారు. ఆరోగ్య శ్రీ కింద వైద్య సేవలు కల్పించాలని గత, ప్రస్తుత ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. అనంతరం కలెక్టర్ నాగలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. దండా లక్ష్మినారాయణ, నికల్సన్, శేషగిరిరావు, నాగేశ్వరరావు, నాంచారయ్య, వెంకటేశ్వరరావు, రామచంద్రరావు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

రెంటచింతల,జూలై 8 (ఆంధ్రజ్యోతి): అత్త మందలించిందని ఓ వివాహిత ఉరేసుకున్న ఘటన జెట్టిపాలెం గ్రామంలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. ఎస్ఐ సీహెచ్ నాగార్జున వివరాల మేరకు.. శీలం సంధ్యారాణి(25), సత్యనారాయణ భార్యభర్తలు. వీరికి ఇద్దరు సంతానం. అత్త కోపగించుకోవడంతో సంధ్యారాణి క్షణికావేశంలో ఫ్యానుకు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. కారంపూడి సీఐ టీవీ శ్రీనివాసరావు ఘటనా స్థలాన్ని సందర్శించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

విచారణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే రోశయ్య

▸▸ భూ ఆక్రమణల ఆరోపణపై కమిషనర్ విచారణ ▸▸ ధ్రువపత్రాలతో వచ్చిన బాధితురాలు భారతి



విచారణకు హాజరైన రోశయ్య, కమిషనర్ చాంబర్ ఎదుట ప్రజా సంఘాల ఆందోళన

గుంటూరు కార్పొరేషన్, జూలై 8(ఆంధ్రజ్యోతి): పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తనపై వచ్చిన భూ ఆక్రమణల ఆరోపణలపై గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పులి శ్రీనివాసులు ఎదుట మంగళవారం హాజరయ్యారు. ఆయనతో పాటు ఫిర్యాదుదారురాలు, విశ్రాంత డిప్యూటీ తహసీల్దారు రాజారావు భార్య గుమ్మడి భారతి కూడా విచారణకు వచ్చారు. గుంటూరు నగరానికి చెందిన గుమ్మడి భారతి మాజీ ఎమ్మెల్యే రోశయ్యపై భూ అక్రమణ ఆరోపణలు చేశారు. నగరంలోని చుట్టుగుంట సెంటర్ నుంచి మిర్చి యార్డుకు వెళ్లే దారిలో సర్వే నంబర్ 178సీ/ ఏ బీ1 లో ఎకరా 23 సెంట్లు భూమిని రాజారావు వద్ద అప్పటి డ్రైవర్‌గా పనిచేస్తున్న కావూరి రాఘవయ్య చౌదరి, సక్కుర్తి పద్మ అనే వారితో కలిసి చల్లా వెంకటరమణతో 1980లో స్వాధీనపు అగ్రిమెంటు చేసుకున్నారు. అప్పట్లోనే పూర్తి నగదు చెల్లించి, ఆ పొలాన్ని స్వాధీనపరచుకొని వాణిజ్య పంటలు పండించారు. భూమిని రిజిస్ట్రేషన్ చేయమని రాజారావు, రాఘవయ్య చౌదరి, పద్మ వెంకటరమణను పలుమార్లు అడిగినా.. దాట వేసుకుంటూ వచ్చారు. 1981లో దాచేపల్లి రామారావు అనే అతను కోర్టులో ఈ భూమిపై డిక్రీ పొందాడు. అయితే రామారావుకి వచ్చిన తీర్పుపై అప్పటికే అగ్రిమెంట్ రాయించుకొని ఉన్న ఫైముగ్గురు కోర్టును ఆశ్రయించగా 1999లో వారికి అనుకూలంగా తీర్పు వచ్చింది. ఈ ఆస్తిని విక్రయించే హక్కు వెంకటరమణకు లేదని, అగ్రిమెంట్ రాయించుకొని ఉన్న ఫైముగ్గురికి చెందుతుందని కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే 1991లో వెంకటరమణ సురేంద్ర కుమార్ వగైరాలకు జీపీఏ చేశాడు. తద్వారా 2002లో మాజీ ఎమ్మెల్యే రోశయ్య తన బినామీలైన జక్కా శ్రీకాంత్, కిలారి రామబ్రహ్మం, శ్రీనివాసరావు వగైరాల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించారు. కోర్టులో దావాలు పెండింగ్‌లో ఉండగా, ఆస్తి అమ్మే హక్కు వెంకటరమణకు లేదని కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ.. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేశారు. 2015లో హైకోర్టు బాధితురాలు భారతికి అనుకూలంగా తీర్పునిచ్చిందన్నారు. 2021లో కేకేఆర్ సినిమా హాలు నిర్మించాలని, దాని వెనుక ఉన్న స్థలాన్ని ఆక్రమించేందుకు మాజీ ఎమ్మెల్యే రోశయ్య ప్రయత్నించారని ఆమె ఆరోపించారు. తన స్థలంలో దౌర్జన్యంగా ప్రహరీ నిర్మాణం చేపట్టారని, ఈ విషయం తెలిసి మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులకు తెలిజేశామని బాధితురాలు వెల్లడించారు. దీనిపై ఇరు వర్గాలకు నోటీసులు ఇచ్చి, వారి వాదనలను కమిషనర్ విన్నారు. రెండు గంటలపాటు విచారణ కొనసాగింది. ఈ విషయాన్ని కోర్టుల తేల్చుకోవాలని కమిషనర్ చెప్పారని బాధితురాలు గుమ్మడి భారతి పేర్కొన్నారు. మీడియాతో మాట్లాడేందుకు రోశయ్య సుముఖత వ్యక్తం చేయలేదు. విచారణ అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయారు.

కార్పొరేషన్‌లో ప్రజా సంఘాల ఆందోళన

బాధితురాలు భారతికి ప్రజా సంఘాల నాయకులు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే రోశయ్య కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తక్షణమే ఆయనను జనసేన పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

దేవాలయంలో రూ.5 లక్షల సొత్తు చోరీ..

నాదెండ్ల, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గణపవరం గ్రామంలో ఉన్న రుక్మిణీ సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. దేవాలయం గ్రిల్స్ తాళాలు పగల గొట్టి గర్భగుడిలో స్వామి వార్లకు అలంకరించిన మూడు వెండి కిరిటీలు, శంకు చక్రాలను, 24 గ్రాముల బంగారు వస్తువులను అపహరించుకుపోయారు. హుండీ పగల గొట్టి నగదు చోరీ చేశారు. వీటిన్నంటి విలువ సుమారు రూ.5 లక్షల వరకు ఉంటుందని అంచనా. సమాచారం మేరకు.. చిలకలూరిపేట రూరల్ సీఐ సుబ్బనాయుడు, ఎస్ఐ పుల్లారావు దేవాలయాన్ని సందర్శించి, వివరాలు సేకరించారు.

మహిళా పోలీసుల బదిలీలు లోపభూయిష్టం

▸▸ ఎస్పీ కార్యాలయం వద్ద నిరసన

గుంటూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): గ్రామ, వార్డు మహిళా సంరక్షణా కార్యద ర్శుల (పోలీసు) బది లీలు లోపభూయిష్టంగా జరి గాయంటూ వారు నిరసన వ్యక్తం చేశారు. అర్బన్‌లో విధులు నిర్వహిస్తున్న వారి ని పల్నాడులోని మారు మూల ప్రాంతాలకు బదిలీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళ వారం అధిక సంఖ్యలో మహిళా పోలీసులు జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అర్బన్‌లో పనిచేస్తున్న వారిని అర్బన్‌కే కేటాయించాలని కోరారు. ఇప్పటికే పిల్లలను స్కూలు, కాలేజీల్లో చేర్చుకున్నామని.. ఇప్పటికిప్పుడు అంత దూరం వెళ్లాలంటే ఎలా సాధ్యమని ప్రశ్నించారు. మరికొందరు చంటి పిల్లలతో ఉన్నారని తెలిపారు. బదిలీలకు ముందే తమ నుంచి ఆప్షన్స్ తీసుకున్నారని, కానీ వాటి ప్రకారం బదిలీలు చేయలేదని మహిళా పోలీసులు వాపోయారు. ఏ ప్రాతిపదికన బదిలీలు నిర్వహించారో కూడా అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా బదిలీలకు సంబంధించి విధి విధానాలు కూడా రూపొందించలేదని మండిపడ్డారు. ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించి తాము కోరుకున్న ప్రకారం బదిలీల ప్రక్రియ చేపట్టాలని కోరారు. సుమారు రెండు గంటలపాటు వారు జిల్లా పోలీస్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద నిరసన తెలిపారు. అయితే జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అందుబాటులో లేకపోవడంతో.. అదనపు ఎస్పీని కలిసేందుకు ప్రయత్నించినా కుదరలేదు. దీంతో బుధవారం మరోసారి పోలీస్ కార్యాలయం ఉన్నతాధికారులను కలవాలని నిర్ణయించుకున్నారు.

మన్నవను ఫ్యాక్షన్ గ్రామంగా మార్చింది..

నాగమల్లేశ్వరరావు కుటుంబమే

▸▸ మాల కార్పొరేషన్ డైరెక్టర్ బాబూరావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాబూరావు, ఎస్సీ నేతలు

గుంటూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): మన్నవను ఫ్యాక్షన్ గ్రామంగా మార్చింది నాగమల్లేశ్వరరావు కుటుంబమేనని పొన్నూరు నియోజకవర్గ ఎస్సీ నేత, మాల కార్పొరేషన్ డైరెక్టర్ బండ్లమూడి బాబూరావు విమర్శించారు. గుంటూరులోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 1994లో మొదటిసారి సర్పంచ్‌గా వ్యవహరించిన బొనిగల నాగమల్లేశ్వరరావు హత్యా రాజకీయాలకు పాల్పడుతూ మల్లెల నాగమల్లి హత్యకు కారకులయ్యారని ఆరోపించారు. అలాగే 2000 నుంచి 2006 సంవత్సరం వరకు బొనిగల నాగమల్లేశ్వరరావు తల్లి సూర్య బాపమ్మ సర్పంచ్‌గా ఉండగా రేషన్ డీలర్ దగ్గర 200 క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా అమ్ముకొని.. ఆ నేరాన్ని డీలర్ పైకి నెట్టి జైలుపాలు చేశారని పేర్కొన్నారు. కమ్యూనిటీ హాలు సొంత భవనంగా గ్రామ పంచాయతీ రికార్డు టాంపరింగ్ చేయగా వారిమీద 420 కేసు నమోదయిందని తెలిపారు. నాగమల్లేశ్వరరావు గ్రామ పంచాయతీ నిధులు దిగమింగడంతో అతనిపై 420 కేసు నమోదు చేసి, చెక్ పవర్ రద్దు చేసి సర్పంచ్‌గా కూడా తొలగించారని వివరించారు. నాగమల్లేశ్వరరావు ఈ మడేళ్లలో రూ. 55.6 లక్షల అవినీతికి పాల్పడి ప్రభుత్వ నిధులు దిగమింగారని.. దీనిపై జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేస్తే.. అతడు సచ్ఛీలుడని వైసీపీ అగ్ర నాయకులు ఏవిధంగా సమర్థిస్తారని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో తనపై 30 మందితో దాడి చేసి, చనిపోయాననుకుని వదిలి వెళ్లిపోయారని బండ్లమూడి బాబూరావు గుర్తుచేశారు. మొదటి నుంచి బొనిగల నాగమల్లేశ్వరరావు అవినీతిని ప్రశ్నిస్తున్న తన కుటుంబంపై కక్షగట్టి అందరినీ అంతమొందించాలనే ఉద్దేశంతో గడిచిన ఐదేళ్లలో అనేకసార్లు తనపై దాడి చేశారని, 9 అక్రమ కేసులు పెట్టారని చెప్పారు. నాగమల్లేశ్వరరావు ఒక అంతర రాష్ట్ర దొంగల ముఠా చరిత్ర కలిగినవాడని.. అంబటి మురళి, అంబటి రాంబాబు, పేర్ని నాని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు.

జవాన్‌కు ఘన నివాళులు

▸▸ నాగేశ్వరరావుకు కన్నీటి వీడ్కోలు పలికిన గ్రామస్థులు
▸▸ ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
▸▸ కుటుంబానికి న్యాయం చేస్తామన్న ఎమ్మెల్యే



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

పెదనందిపాడు, జూలై, 8(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జవాన్ నాగేశ్వరరావు మృతదేహానికి గ్రామస్థులు, బంధుమిత్రులు, పోలీసు అధికారులు మంగళవారం కన్నీటి వీడ్కోలు పలికారు. మండల పరిధిలోని వరగానిలో నాగేశ్వరరావు మృతదేహానికి రాజస్థాన్‌లోని బీకనీర్ 177వ మీడియం రెజిమెంట్ సుబేదారులు బీవీ రమణ, రవీంద్రలు పార్థీవ దేహంపై జాతీయ జెండా ఉంచి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాద సమయంలో అక్కడి వైద్య సిబ్బందితో పాటు ప్రజలు కూడా సహకరించకపోవడం వల్లే తన భర్త, కుమారుడుని కోల్పోయానని నాగేశ్వరరావు భార్య బోరున విలపిస్తూ.. తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి తగు న్యాయం చేస్తామని వారు హామీ ఇచ్చారు. తహసీల్దార్ హెనప్రియ, ఎస్ఐ మధు పవన్‌కు.. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. నాగేశ్వరరావుతో పాటు కుమారుడు వెంకట్ అభిషేక్ మృతదేహాలకు వరగానిలో శ్మశాన వాటికలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు.. ఏఆర్ ఎస్ఐ ఏసురాజు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. నివాళులర్పించిన వారిలో జనసేప జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొర్రపాటి నాగేశ్వరరావు, బీజేపీ నాయకులు, ప్రత్తిపాడు సీఐ గన్నవరపు శ్రీనివాసరావు, అధికారులు, టీడీపీ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

సొసైటీలకు.. త్రిసభ్య కమిటీలు

(5వ పేజీ తరువాయి)

విచారణల్లో వెలుగుచూస్తున్నాయి. చాలా సంఘాలు నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఎరువులు అమ్మకాలను నీరుగార్చి రైతు భరోసా కేంద్రాలకు అప్పగించారు. ఇంధన బంకులు, జన ఔషధి కేంద్రాలు ఇలా అన్నింటిలోనూ వైసీపీ వారికే ప్రాధాన్యం ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వ నిర్ణయాల ఫలితంగా సహకార వ్యవస్థ ఆర్థికంగా కుదేలైంది. ఇదే పాలనను కూటమి ప్రభుత్వం కూడా అమల్లోకి తీసుకురావడంతో పరిస్థితులు ఎలా ఉంటాయో చూడాలి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	104, 112, 123
చికెన్ విత్ స్కిన్(కిలో)	200.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	210.00

45,606 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 47,553 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 45,606 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 8,406 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	9500	12700
నెంబరు. 5	10000	13200
273	----	----
341	10000	13400
4884	----	----
సూపర్ 10	----	----
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	13500
షార్క్-1	---	---
బ్యాడిగి	10000	12700
దేవనూరు డీలక్స్	10000	12400

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
ఆర్మూరు	9700	11000
ఏసీ కామన్ వెరైటీ		
334	9500	12800
నెంబరు. 5	10000	13200
273	---	---
341	10000	13500
4884	10000	12600
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	13300
బ్యాడిగి	10000	12500
దేవనూరు డీలక్స్	10000	12300
తాలుకాయలు	4700	7000

పీఏసీఎస్‌ల చైర్‌పర్సన్ నియామకం

పిడుగురాళ్ల, జూలై 8 (ఆంధ్రజ్యోతి): గురజాల నియోజకవర్గంలోని పలు ప్రాథమిక సహకార సంఘాలకు త్రీ మెన్ కమిటీలను మంగళవారం నియమించింది. గురజాల పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా పోటు నాగేశ్వరరావు, సభ్యులుగా అమరారపు ఏసుదాసు, జక్కా లింగయ్య, పులిపాడు పీఏసీస్ చైర్‌పర్సన్‌గా మద్దినేని పెద వీరయ్య, సభ్యులుగా తోట కోటేశ్వరరావు, కొల్లూరి అమర లింగేశ్వరరావు, బ్రాహ్మణపల్లి చైర్‌పర్సన్‌గా గండికోట వెంకటేశ్వర్లు, సభ్యులుగా రొడ్డి వీరాంజనేయులు, పోలేపల్లి పెద్ద సాంబయ్య, కరాలపాడు చైర్‌పర్సన్‌గా అనబోతుల యలమందరెడ్డి, సభ్యులుగా సంకుల సాంబశివరావు, వేల్పుల రాజారావులను నియమిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

● సత్తెనపల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పాకాలపాడు సహకార సంఘ చైర్‌పర్సన్‌గా కొనికినేని సత్యనారాయణ, సభ్యులుగా అన్నదాసు వెంకట్రామ్మ, పేరం హరిబాబు, గుడిపూడి చైర్‌పర్సన్‌గా గద్దె అప్పారావు, సభ్యులుగా గుంటుపల్లి బొల్లయ్య, పురం మరియదాసు, ఫణిదం సహకార సంఘ అధ్యక్షుడిగా ఎర్రగుంట్ల వెంకటేశ్వరరావు, సభ్యులుగా కొర్నె శ్రీనివాసరావు, గంగవరపు నవీన్‌లను నియమిస్తూ సహకార సంఘ రాష్ట్ర కార్యదర్శి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

● అమరావతి, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మండలపరిధిలోని మూడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు నూతన కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మునగోడు పీఏసీఎస్‌కు నాగోతు నాగార్జున, పెదమద్దూరుకు భావన సూర్యనారాయణ, నరుకుళ్లపాడుకు భాష్యం జగదీష్‌లను చైర్‌పర్సన్‌లుగా నియమించారు. మూడు సంఘాల్లో పర్సన్‌లుగా షేక్ ఖాసీం షరీఫ్, చిలంకూరి వెంగళరావు, పొదిల సాంబశివరావు, సిద్దె శ్రీనివాసరావు, కామిరెడ్డి పూర్ణచంద్రరావు, మద్ది ధాత్రినారాయణలను నియమించారు.

పట్టణాభివృద్ధికి మాస్టర్ ప్లాన్

పిడుగురాళ్ల, జూలై 8 (ఆంధ్రజ్యోతి): పిడుగురాళ్ల పట్టణాభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌కు గెజిట్ నోటిఫికేషన్ ప్రకటించారు. పిడుగురాళ్ల పురపాలక సంఘంకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్‌ను కలెక్టర్ అరుణ్‌బాబు నోటిపై చేశారు. ఈ మాస్టర్ ప్లాన్‌తో పట్టణంలోని వివిధ వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గెజిట్ నోటిఫికేషన్‌ను ప్రకటించిన కలెక్టర్ 30 రోజుల్లోపు ఏమైనా అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేయవచ్చునని తెలిపారు.

88 తాళ్ళూరులో కంటి వైద్యశిబిరం

క్రోసూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 88 తాళ్ళూరులో మంగళవారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఎల్‌వీ ప్రసాదు కంటి ఆస్పత్రి సౌజన్యంతో 125 మందికి పరీక్షలు నిర్వహించారు. 40 మందికి శుక్లాలు ఉన్నట్టు డాక్టర్లు గుర్తించారు. వారికి దశల వారీగా ధూళిపాళ్ళలోని ఎల్‌వీ ప్రసాదు కంటి ఆస్పత్రిలో ఆపరేషన్‌లు చేయనున్నట్టు డాక్టర్లు చెప్పారు. కళ్ళ జోళ్ళు అవసరమైన వారికి ఊటుకూరులోని ఎల్‌వీ ప్రసాదుకంటి వైద్యశిబిరంలో ఉచితంగా పంపిణీ చేయనున్నట్టు తెలిపారు.

పల్లెర్ల గంగిరెడ్డి మాస్టారు మృతి

రెంటచింతల, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మూడున్నర దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి చివరకు హెచ్‌ఎంగా బాధ్యతలు నిర్వర్తించి ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన పల్లెర్ల గంగిరెడ్డి(75) మాస్టారు సోమవారం రాత్రి మృతి చెందారు. కొంత కాలం నుంచి అనారోగ్యంతో వున్నారు. మంగళవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించగా శిష్య బృందం భారీగా తరలివచ్చారు. మాస్టారు మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపి వారి కుటుంబసభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.

హసానాబాద్‌లో బంగారం చోరీ

క్రోసూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి) : మండలంలోని హసానాబాద్‌లో షేక్ ఘన్ సైదాకు చెందిన గృహంలో బంగారం చోరీకి గురైనట్టు మంగళవారం పోలీసులు తెలియజేశారు. గృహంలోని వారందరూ పనుల నిమిత్తం గుంటూరు వెళ్లి ఇంటికి వచ్చి చూసేసరికి బీరువాలో ఉన్న బంగారం చోరీకి గురైనట్టు గుర్తించారన్నారు. బంగారం విలువ రూ.1.53 లక్షలు ఉంటుందన్నారు. తలుపు గడియ పగుల గొట్టి ఇంటిలోకి ప్రవేశించి బీరువా పగుల గొట్టి బంగారంతో పాటు కొన్ని వెండి వస్తువులు కూడా దొంగిలించినట్టు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ రవిబాబు తెలిపారు.

వృద్ధుడి అదృశ్యంపై ఫిర్యాదు

క్రోసూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి) : మండలంలోని విప్పర్ల గ్రామానికి చెందిన రాయపాటి పెద వెంకటేశ్వర్లు(88) అనే వృద్ధుడు నాలుగు రోజులుగా కన్పించటం లేదని ఆయన బంధువులు మంగళవారం క్రోసూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంకటేశ్వర్లు ఈనెల 2వ తేదీన వేదాద్రి వెళ్లి వస్తానని ఉదయం 10 గంటలకు వెళ్లాడని, వేదాద్రి నుంచి వచ్చి చెరుకుంపాలెంలో టీ తాగినట్టు కొంత మంది చెప్పారని అన్నారు. ఇంటి నుంచి వెళ్ళేటప్పుడు తెల్ల పంచ, తెల్ల చొక్కా, పైన కండువా ధరించాడని, చేతికి కడియం, మరో చేతిలో కర్ర ఉంటాయని వారు తెలిపారు. ఫిర్యాదు స్వీకరించి విచారణ జరుపుతున్నట్టు క్రోసూరు ఎస్‌ఐ రవిబాబు తెలిపారు.

విత్తన శుద్ధి చేసుకోవాలి

రాజుపాలెం, జూలై 8(ఆంధ్రజ్యోతి): విత్తనాలు విత్తుకునే ముందు విత్తన శుద్ధి చేసుకున్నట్లయితే పంటపై శిలీంధ్ర నాసిక తెగుళ్లను రాకుండా అరికట్టవచ్చునని జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం డీడీ శివకుమారి తెలిపారు. మంగళవారం గణపవరంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు.

నోట్ పుస్తకాల పంపిణీ

దుర్గి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): దుర్గి జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం పదో తరగతి విద్యార్థులు 120 మందికి వాసవీ యూత్ సభ్యులు నోట్ పుస్తకాలు, పెన్నులు అందించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం, క్లబ్ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగుకు భారీగా రాయితీలు

● ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి
● పండ్ల తోటల పెంపకానికి భూమిపూజ

రెంటచింతల, జూలై 8 (ఆంధ్రజ్యోతి): రైతులు ఉద్యాన పంటలు సాగు చేస్తే ప్రభుత్వం రాయితీ కింది ఆర్థిక సాయం అందచేస్తుందని వీటిని అన్నదాతలు సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. మంగళవారం పండ్ల తోటల సాగు కార్యక్రమంలో భాగంగా రెంటచింతల పొలిమేరల్లో బి.విజయ్ పొలంలో సపోట తోటను సాగు చేసే నిమిత్తం భూమి పూజ చేసి తరువాత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాణిజ్య పంటలకు ప్రత్యామ్నాయంగా ఉద్యాన పంటలైన మామిడి, జామ, నిమ్మ, సపోట, దానిమ్మ, డ్రాగన్‌ఫ్రూట్, మునగ, తదితర పంటలను సాగు చేస్తే ప్రభుత్వ పరంగా పూర్తి స్థాయిలో రాయితీలు ఇస్తారని, అన్నదాతలు నష్టాల పాలయ్యే అవకాశం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వాణి జ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, ఉపాధిహామీ ఏపీడీ కె.మల్లికార్జునరావు, ఏపీవో వెంకటేశ్వర్లు యాదవ్, ఉద్యాన శాఖాధికారి ఎనిబెరా మోహన్, టీడీపీ నేతలు అబ్బిరెడ్డి, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


పండ్ల తోటల పెంపకానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే జూలకంటి

● **మాచర్ల రూరల్ (ఆంధ్రజ్యోతి):** మండలంలోని భైరవునిపాడు గ్రామంలో ఆలేటి ఇసాక్ ఇస్సాక్ పొలంలో ఎంపీడీవో బత్తాయి మొక్కల ను నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఫణికుమార్ మాట్లాడుతూ సన్న, చిన్నకారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీవో నాగ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు కిషోర్, వెంకయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకట్రామయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మస్తాన్‌వలి, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● **కారంపూడి (ఆంధ్రజ్యోతి):** కారంపూడిలో పీడీ సిద్ధ లింగమూర్తి ఆదేశాల మేరకు కల్లుట్ల సైదులు పొలంలో మంగళవారం కూటమి నేతలు పండ్ల తోటలు పెంపకం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు పంగులూరి అంజయ్య, టీడీపీ సీనియర్ నేత బొల్నేడి శ్రీనివాసరావు, చప్పిడి రాము, ఎంపీపీ గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య, మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్ యాదవ్, గ్రామ సర్పంచ్ సరస్వతీబాయి బాలునాయక్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

● **దాచేపల్లి, (ఆంధ్రజ్యోతి) :** కేసానుపల్లిలో 50 మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరు పండ్ల మొక్కలను నాటడంతో పాటు వాటి పెంపునకు కూడా తగిన కృషి చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. కార్యక్రమంలో నెల్లూరి రామకోటయ్య, కోట శాయన్న, మాజీ ఎంపీటీసీ కోటయ్య, బొల్లా కిష్టారావు, షేక్ జానయ్య, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గుండె బోయిన కావ్య, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

● **మాచవరం, (ఆంధ్రజ్యోతి):** మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఉపాధిహామీ పథకం కింద పండ్ల మొక్కల పెంపకం కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 25 ఎకరాల్లో మొక్కలు నాటారు. వేమవరంలో 15 ఎకరాల్లో, మల్లవోలులో నాలుగు ఎకరాల్లో, సింగరాయపాలెం తండాలో ఆరు ఎకరాల్లో వివిధ రకాల మొక్కలు నాటారని ఏపీవో కోటిరెడ్డి తెలిపారు. ఈ మొక్కల పెంపకానికి పూర్తి బాధ్యత ఉపాధి హామీ పథకం వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కోటిరెడ్డి, పంచాయతీ సెక్రటరీ ఉషారాణి, టీడీపీ నాయకులు కొలగాని శివ, ఏసు పొంగు ఆనందరావు, రైతులు పాల్గొన్నారు.


కారంపూడిలో పండ్ల మొక్కలు నాటుతున్న కూటమి నేతలు

● **క్రోసూరు (ఆంధ్రజ్యోతి) :** మండలంలోని ఉయ్యందనలో నిమ్మ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒక్కొక్క ఎకరానికి 110 మొక్కలు ఉచితంగా ఇవ్వడంతో పాటు మూడు సంవత్సరాల పాటు ప్రోత్సాహక నగదును కూడా అందజేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కోటయ్య గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

● **అచ్చంపేట (ఆంధ్రజ్యోతి) :** మండలంలోని అన్ని గ్రామాల్లో 21.50 సెంట్లలో పండ్ల మొక్కలను నాటారు. స్థానిక మండల పరిషత్ అధ్యక్షురాలు పండ్ల మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉపాధి కూలీలంతా పాల్గొన్నారు. ఎంపీడీవో కే శ్రీనివాసరావు అన్ని గ్రామాల సర్పంచ్‌లతో పాటు ఉపాధి హామి సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్టు ఏపీవో వెంకటేశ్వర్లు తెలిపారు.

మొక్కలు నాటిన కన్నా

సత్తెనపల్లి రూరల్, జూలై 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని కంటెపూడిలో మంగళవారం ముకుందారెడ్డి పొలంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, అధికారులు నిమ్మ మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆళ్ళ అమరేశ్వరరావు, కోమ టినేని శ్రీనివాసరావు, కట్టా రమేష్, ఆళ్ళ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా మీ రుణం తీర్చుకుంటా..

'సుపరిపాలన తొలిఅడుగు'లో ఎమ్మెల్యే జూలకంటి


రెంటచింతలలో వృద్ధురాలి యోగక్షేమాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మరెడ్డి

రెంటచింతల, జూలై 8 (ఆంధ్రజ్యోతి): పెద్దమ్మా పింఛన్ ఇతర ప్రభుత్వ పథకాలన్నీ అందుతున్నాయా.. పిల్లలు ఏం చేస్తున్నారు.. తల్లికి వందనంతో ఎంత మంది ప్రయోజనం పొందారు.. కూటమి పాలనపై మీ అభిప్రాయం ఏంటని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పలువురు వృద్ధులను ఆప్యాయంగా ప్రశ్నించి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. రెంటచింతలలోని అంబేద్కర్ కాలనిలో సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటికి ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ పోతున్నామని గత రాక్షస పాలనకు భిన్నంగా ప్రజలకు తోడుగా తాము వుంటున్నామన్నారు. సమస్యలన్నింటిని అక్కడి కక్కడే అధికారులకు చెప్పి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు అబ్బిరెడ్డి, శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షు డు రాజారెడ్డి, సుమంత్‌రెడ్డి, రామకృష్ణ, మాజీ ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమరావతి పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ ఆకస్మిక తనిఖీ


స్థానిక పోలీసు అధికారులకు సూచనలు ఇస్తున్న డీఎస్పీ హనుమంతరావు

అమరావతి, జూలై 8(ఆంధ్రజ్యోతి): జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సత్తెనపల్లి డీఎస్పీ హనుమంతరావు మంగళవారం సాయంత్రం అమరావతి పోలీసుస్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని మండల పరిధిలో శాంతి భద్రతల విషయమై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. కేసుల దర్యాప్తునకు టెక్నాలజీ ఉపయోగించాలని గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగంపై నిఘా ఉంచి వాటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని.. విద్యార్థులలో మాదక ద్రవ్యాల వినియోగంపై కలిగే నష్టాలను అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆలయ పరిధిలో వసతి గృహాల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా తనిఖీ నిర్వహించాలని సీఐ అచ్చియ్య, ఎస్‌ఐ అమీర్, సిబ్బందిని ఆదేశించారు.

మంచికల్లు సొసైటీ అధ్యక్షుడిగా మట్టయ్య

రెంటచింతల, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మంచికల్లు సొసైటీ అధ్యక్షుడిగా యరపతినేని మట్టయ్య, సభ్యులుగా దర్శనబోయిన వెంకటేశ్వర్లు, చింతమళ్ల నాగేశ్వరరావు, అలాగే పాలువాయి సొసైటీ చైర్మన్‌గా అల్లం నాగలక్ష్మి, సభ్యులుగా బొల్లా పున్నయ్య, కొర్రా కొండానాయక్‌లను నియమిస్తూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. రెంటచింతల సొసైటీకి సంబంధించి సాంకేతిక కారణాలతో నిలిపివేశారు.

● మాచర్లటౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి):

వెల్దుర్తి మండలంలోని శిరిగిరిపాడు సొసైటీ అధ్యక్షుడిగా కుర్రి శివారెడ్డి, సభ్యులుగా గొలసం శ్రీను మల్లయ్య, రమావత్ కోటేశ్వరరావు నాయక్‌లు నియమితులయ్యారు. కండ్లకుంట సొసైటీకి అధ్యక్షుడిగా బోయిన చినలింగయ్య, సభ్యులుగా సాధనాల ప్రసాద్, దేశావత్ సాంబులుబాయి నియమితులయ్యారు.

● కారంపూడి, (ఆంధ్రజ్యోతి): కారంపూడి సొసైటీ అధ్యక్షుడిగా నాగారపు రామకృష్ణ (కారంపూడి), సభ్యులుగా వెన్నా హనిమిరెడ్డి (చిన కొదమగుండ్ల), ఉన్నం రామయ్య (లక్ష్మీపురం)లు నియమితులయ్యారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి నివాళి

పిడుగురాళ్ల, జూలై 8 (ఆంధ్రజ్యోతి): స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని పట్టణంలో వైసీపీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద, అంజిరెడ్డి హాస్పటల్ వద్ద, జానపాడులో, శ్రీనివాసకాలనీలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక భవనాశి కల్యాణ మండపంలో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని, అభివృద్ధి పేరుతో అప్పులు తెస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్, యెనుముల మురళీధర్‌రెడ్డి, రేపాల శ్రీనివాసరావు, కేవీ చింతా సుబ్బారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ పార్టీ గురజాల నియోజకవర్గ ఇన్‌చార్జి తియ్యగూర యలమందరెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి యలమందారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

● గురజాలటౌన్, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జీవీసీ కాలనీలో డాక్టర్ వైఎస్ఆర్ జయంతిని వైసీపీ బూత్ కమిటి విభాగం ప్రధాన కార్యదర్శి చిన కోటేశ్వరరావు ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. వైఎస్ ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

● కోసూరు (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మండలంలోని డొడ్లేరులో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ అభిమానులు సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● సత్తెనపల్లి (ఆంధ్రజ్యోతి) : జిల్లా గ్రంథా లయ సంస్థ మాజీ చైర్మన్ చట్టి విజయ భాస్కర్‌రెడ్డి శాఖా గ్రంథాలయం వద్ద ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కాపులను బలిజలుగా గుర్తించాలి

● మంత్రి గొట్టిపాటికి కన్నా, బాజీ చౌదరి వినతి


పల్నాడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవిని కలసి వినతిపత్రం అందించిన కన్నా లక్ష్మీనారాయణ, కనుమూరి బాజీచౌదరి

సత్తెనపల్లి, జూలై 8(ఆంధ్రజ్యోతి): నకరికల్లు మండలం కుంకలగుంట, చేజర్ల గ్రామాల్లో కాపులను గతంలో మాదిరిగా బలిజలుగా గుర్తించి బీసీ- ఏ సర్టిఫికెట్‌ను మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను మంగళవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరి తదితరులు కలసి ఈ సమస్యను గురించి వివరించి వినతిపత్రం అందించారు. దీనిపై సానుకూలంగా స్పందించి మంత్రి గొట్టిపాటి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.


ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న హసానాబాద్ హైస్కూల్ ఉపాధ్యాయులు

హైస్కూల్లో అదనపు గదుల మంజూరుకు కృషి

● ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

క్రోసూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హసానాబాద్ హైస్కూల్‌కు అదనపు గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ హామీ ఇచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను కలసి ప్రస్తుతం హైస్కూల్ ఎలిమెంటరీ పాఠశాలలో చాలీచాలని వసతులతో నడుపుతున్నామని, మరొక చోట హైస్కూల్ భవనం నిర్మాణంలో ఉన్నప్పటికీ చాలా రోజులుగా నిర్మాణం నిలిచి పోయిందన్నారు. మరో నాలుగు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఉపాధ్యాయులు కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి నిధులు మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలసి వినతిపత్రం సమర్పించిన వారిలో ప్రధానోపాధ్యాయులు తోమాసయ్య, ఉపాధ్యాయులు నారాయణ, విజయకుమార్, మల్లికార్జునరావు, లక్ష్మీనారాయణ ఉన్నారు.

గంజాయిని నిర్మూలించాలి : సీఐ కిరణ్

నకరికల్లు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): గంజాయిని పూర్తి స్థాయిలో నిర్మూలించే విధంగా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని సత్తెనపల్లి రూరల్ సీఐ పీ కిరణ్ అన్నారు. మంగళవారం నకరికల్లు పోలీసుస్టేషన్‌ను కిరణ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. కేసుల విచారణను త్వరగా పూర్తి చేయాలని ఎస్‌ఐ చల్లా సురేష్‌ను ఆదేశించారు. మహిళలపై జరుగుతున్న నేరాల గురించి, గంజాయి వల్ల కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణను అమలు చేయాలన్నారు.

75 తాళ్ళూరులో డెంగీ పై ర్యాలీ

పెదకూరపాడు, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని 75 తాళ్ళూరులో డెంగీ నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామ వీధుల్లో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి వెలుగొండారెడ్డి మాట్లాడుతూ ప్రజలు డెంగీపై అవగాహన కలిగి ఉండాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి బేగ్, హెల్త్ సూపర్‌వైజర్లు కంచర్ల దిలీప్‌కుమార్, శ్రీనివాసరావు, సుభాషిణి, పీహెచ్‌ఎస్ దుర్గ కుమారి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద విత్తనాలు కొనాలి

బెల్లంకొండ, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రైతులందరూ విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో లైసెన్స్ డీలర్ల వద్దే విత్తనాలను కొనుగోలు చేయాలని ఏవో అరుణకుమారి పేర్కొన్నారు. మంగళవారం బెల్లంకొండలో రైతులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా పచ్చిరొట్ట పైరు గురించి తెలుసుకోవాలన్నారు.

హామీలను అమలు చేస్తున్న కూటమి

● పిన్నెల్లి, కాట్రపాడు, భట్రుపాలెంలలో 'సుపరిపాలనలో తొలిఅడుగు'
● ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు వివరించిన యరపతినేని నిఖిల్


పిన్నెల్లిలో ఇస్రం ప్రభుదాసుకు ఆర్థిక సాయం అందజేస్తున్న యరపతినేని నిఖిల్

మాచవరం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని కుమారుడు యరపతినేని నిఖిల్ వివరించారు. మండలంలోని పిన్నెల్లిలో మంగళవారం సుపరిపాలనలో తొలిఅడుగు అనే కార్యక్రమంలో నిఖిల్ పాల్గొన్నాడు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం గ్రామం లో వివిధ కారణాలతో బాధిత కుటుంబాలకు రూ.80వేలు ఆర్థిక సాయం అందజేశాడు. గ్రామానికి చెందిన నలబోతుల పెదపుల్లయ్య మందుల ఖర్చుల నిమిత్తం రూ.25వేలు, నలబోతుల నరసింహారావు అనారోగ్య కారణాలతో బాధ పడుతున్నందున రూ.25వేలు, జంగం నాగరాజు మృతి చెందటంతో అతని భార్యకు రూ.15వేలు, ఇస్రం ప్రభుదాసు కాలు విరిగి మంచానికి పరిమితం కావటంతో ఖర్చుల నిమిత్తం రూ.15వేలు, నలుగు రికి కలిపి రూ.80వేలు ఆర్థిక సాయం అందజేశాడు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ చింతపల్లి నన్ని, రామిరెడ్డి, దస్తగిరి, చింతపల్లి సుభానీ, పార్టీ కార్యకర్తలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దాచేపల్లి మండలంలో..

దాచేపల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కృష్ణా నది తీర ప్రాంతాల గ్రామాలైన కాట్రపాడు, భట్రుపాలెంలలో మంగళవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ప్రజలను నేరుగా కలుసుకొని వారితో పలు అంశాలను ప్రస్తావించారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని వివరించారు. ఆయా కార్యక్రమాల్లో బెల్లంకొండ బద్రి, నర్ర పుల్లయ్య, తంగెళ్ళ శ్రీనివాసరావు, పగడాల భాస్కరరావు, రుద్రాల అచ్చారావు, అక్కినపల్లి బాలయ్య, నెల్లూరి రామ కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తకు పరామర్శ.. ఆర్థిక సాయం అందజేత

పిడుగురాళ్ల, జూలై 8 (ఆంధ్రజ్యోతి): తుమ్మలచెరువు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కడియం వంశీ అనారోగ్యంతో స్థానిక ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న నిఖిల్ మంగళవారం ఆసుపత్రిలో పరామర్శించారు. వైద్యం కోసం రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశాడు.

వేదవ్యాస ధర్మక్షేత్రంలో గురుపౌర్ణమి వేడుకలు ప్రారంభం


వ్యాసమహర్షిని ప్రత్యేక రథంపై ధర్మక్షేత్రానికి తీసుకువస్తున్న భవఘ్ని గురువులు, శిష్యులు

అమరావతి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): భవఘ్ని ఆరామం ఆధ్వర్యంలో మండల పరిధిలోని వైకుంఠపురం గ్రామంలో నిర్మించిన వేదవ్యాస సనాతన ధర్మక్షేత్రంలో గురుపౌర్ణమి పురస్కరించుకుని మూడు రోజులపాటు జరిగే వేడుకలు మంగళవారం ప్రారంభమయ్యాయి. చుట్టు పక్క గ్రామాలు ఇతర జిల్లాల నుంచి వచ్చిన భవఘ్ని శిష్యులు వేడుకల్లో పాల్గొన్నారు. తొలి రోజు మంగళవారం ఉదయం వ్యాసమహర్షికి సుప్రభాత సేవ నిర్వహించారు. 8గంటలకు ఆరామం నుంచి వ్యాసమహర్షి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక రథంపై ధర్మక్షేత్రానికి తీసుకువచ్చారు. మంగళవాయిద్యాలు, కోలాట నృత్యాలతో వ్యాస భగవానుడి రథంపై తీసుకువచ్చారు. అనంతరం జరిగిన వ్యాస ఆరాధనలో భవఘ్ని శిష్యులు పాల్గొన్నారు.

అమ్మవార్లకు సారె, సద్ది సమర్పణ


సారె, సద్దితో ర్యాలీగా వెళుతున్న మహిళలు

కారంపూడి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): కారంపూడిలోని గ్రామ దేవత పోలేరమ్మ, పాతపాటేశ్వరి అమ్మవార్లకు మంగళవారం ఆర్యవైశ్య మహిళలు సారె, సద్ది సమర్పించారు. షిర్డీ సాయిబాబు ఆలయం నుంచి ర్యాలీగా ఆలయాలకు చేరుకున్నారు. అమ్మవార్లతోపాటు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, పోతురాజు స్వామిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లలితా సహస్రనామ పారాయణం, అష్టలక్ష్మి స్తోత్రాలు తదితర పూజలు జరిపారు. శ్రీవాసవీ ఆర్యవైశ్య మహిళ సంఘం పర్యవేక్షణలో పూజాధికాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గుండా నాగమల్లేశ్వరి, భవనారి అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ దాడులు.. రూ.3.50 లక్షల అపరాధ రుసుం

దాచేపల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌శాఖ విజిలెన్స్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మీటరు లేకుండా నేరుగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న ఎనిమిది మందికి రూ.14 వేలు, మీటరు ఉన్నప్పటికీ అక్రమ విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న ఆరుగురికి రూ.40వేలు, అనుమతించిన లోడు కంటే అదనంగా విద్యుత్ వాడుతున్న 109 మందికి రూ.2.96 లక్షలు, మొత్తంగా రూ.3.50 లక్షలు అపరాధ రుసుం విధించినట్టు వివరించారు. ఈ దాడుల్లో డీఈఈ కే రవికుమార్, ఎస్ మల్లికార్జున ప్రసాదు, టీ వీరేశ్వరరావు, ఏఈ కోటేశ్వరరావు, సతీష్‌కుమార్, యూ శివశంకర్, ఆపరేషన్ ఏఈ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దేశ వ్యాప్త సమ్మెకు వీఆర్‌ఏల సంఘం మద్దతు

క్రోసూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం జరగనున్న సమ్మెకు వీఆర్‌ఏల సంఘం మద్దతు ప్రకటిస్తున్నట్టు ఆ సంఘం క్రోసూరు మండల అధ్యక్షుడు దినేష్ తెలియజేశారు. వీఆర్‌ఏలకు టైమ్ స్కేల్ వర్తింప చేయటం, డీఏలు ఇవ్వటం మొదలైనవి పరిష్కరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం 29 రకాల చట్టాలను రద్దు చేసి కార్మికులకు అన్యాయం చేసినందుకు నిరసనగా సమ్మె చేస్తున్నట్టు తెలిపారు. వీఆర్‌ఏలకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.



రేషన్ డిపో వద్ద క్యూఆర్ కోడ్‌తో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

సమస్యకు.. స్కాన్

- రేషన్ ఫిర్యాదులకు క్యూఆర్ కోడ్
- దుకాణాల వద్ద పోస్టర్లు ఏర్పాటు

సత్తెనపల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): రేషన్ అక్రమాలకు చెక్ పెట్టేందుకు.. డీలర్ల మోసాలపై ఫిర్యాదులకు.. కార్డుదారుల సమస్యలు పరిష్కరించేందుకు.. ప్రభుత్వం సాంకేతికతను అందుబాటులోకి తెచ్చింది. రేషన్ దుకాణాల వద్ద క్యూఆర్ కోడ్ స్కానర్ పోస్టర్లను ప్రదర్శించేలా చర్యలు తీసుకుంది. ఈ పోస్టర్ల లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సమస్యలను, ఫిర్యాదులను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా కార్డుదారులకు అవకాశం కల్పించింది. రేషన్ సరుకుల సరఫరాను మరింత పారదర్శకంగా చేపట్టేందుకు ఈ విధానాన్ని అమలు చేస్తుంది. ఎండీయూ వాహనాలను రద్దు చేసి రేషన్ డిపోల ద్వారా సరుకులను అందజేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సరుకుల పంపిణీలోని సమస్యలు, అభ్యంతరాలపై ఫిర్యాదు చేసేందుకు కార్డుదారులు ఇబ్బంది పడకుండా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. గతంలోలా అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా డిపో వద్ద ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి క్షణాల్లోనే ఫిర్యాదు చేసే అవకాశం కార్డుదారులకు కల్పించింది.

క్యూఆర్ కోడ్ ఇలా..

డిపోల వద్ద ప్రదర్శిస్తున్న క్యూఆర్ కోడ్‌తో కార్డుదారులకు అనేక ఉపయోగాలు ఉన్నాయి. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే ఈ నెల సరుకులు తీసుకున్నారా?, సరుకుల నాణ్యతపై సంతృప్తిగా ఉన్నారా? డీలర్ సరైన తూకంలో సరుకులు ఇచ్చారా?, అధిక ధరలు వసూలు చేశారా? డీలర్ మీతో మర్యాదపూర్వకంగా వ్యవహరించారా?, సమయ పాలన పాటిస్తున్నారా? అనే ప్రశ్నలతో వెబ్ పేజీ వస్తుంది. ఆయా ప్రశ్నలకు సమాధానం ఇస్తే కార్డుదారుల ఫిర్యాదులు, అభిప్రాయాలు నేరుగా సంబంధిత ఉన్నతాధికారులకు చేరుతాయి. వాటిని పరిశీలించిన అధికారులు సత్వరం పరిష్కరిస్తారు.

అక్రమాల నివారణకే..

రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాల నివారణకు క్యూఆర్ కోడ్ స్కానర్ ఉపకరిస్తుంది. సరుకుల పంపిణీలో డీలర్లు చేతివాటం ప్రదర్శిస్తే క్యూఆర్ కోడ్ స్కానర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కానర్ల ఫ్లెక్సీలను ప్రతీ రేషన్ డిపో వద్ద ప్రదర్శిస్తున్నాం.

-రవికుమార్, సీఎస్‌డీటీ సత్తెనపల్లి


రేషన్ షాపు వద్ద నిత్యావసర సరుకుల పంపిణీ

ఆల్ ఇన్ వన్.. రైల్‌వన్!

- రిజర్వ్‌డ్, అన్‌రిజర్వ్‌డ్, ప్లాట్‌ఫాం టిక్కెట్ బుకింగ్ సదుపాయం
- పీఎన్‌ఆర్ స్థితి, కోచ్ పొజిషన్ వంటి సర్వీసులెన్నో..
- ఫుడ్ కూడా ఆర్డర్ చేసే అవకాశం

గుంటూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): రైల్వే శాఖ అందిస్తున్న వివిధ రకాల సేవలన్నీ ఒకే యాప్‌లోకి తీసుకొచ్చింది. అన్ని సర్వీసులను రైల్‌వన్ మొబైల్ అప్లికేషన్‌లో అందుబాటులో ఉంచింది. దీంతో వేల సంఖ్యలో వినియోగదారులు ఈ యాప్ ద్వారా రైల్వే సేవలు పొందడం ప్రారంభించారు. రిజర్వ్‌డ్, అన్‌రిజర్వ్‌డ్, ప్లాట్‌ఫాం టిక్కెట్లతో సహా అనేక సర్వీసులు ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ వినియోగదారుల అరచేతిలోకి వచ్చేశాయి. దీంతో రైల్వేస్టేషన్లు, పీఆర్‌ఎస్ కౌంటర్ల వద్దకు వెళ్లకుండానే టిక్కెట్‌లు బుకింగ్ చేసుకొని ప్రయాణిస్తున్నారు. అంతేకాకుండా ట్రాక్ యువర్ ట్రైన్ వంటి సేవలు కూడా పొందగలుగుతున్నారు.

రైల్‌వన్ యాప్‌ని రైల్వే శాఖ గత వారమే అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్‌లో మొబైల్ నంబరు ద్వారా రిజిష్టర్ చేసుకోవచ్చు. ఐఆర్‌సీటీసీ రైల్ కనెక్టు, యూటీఎస్ యాప్‌ల యూజర్లు కూడా.. వాటి ద్వారా రిజిష్టర్ కావొచ్చు. కొంత సమయానికే ఈ యాప్ అవసరం అనుకొనే వాళ్లు గెస్టుగా కూడా లాగిన్ కావడానికి అవకాశం ఉంది. లాగిన్ అయ్యాక హోం పేజీలోనే అన్ని సేవలు కనిపిస్తాయి. వినియోగదారుడు వాటిల్లో ఏ సర్వీసు కావాలంటే దానిని బుక్ చేసుకోవచ్చు. యూటీఎస్ యాప్ ద్వారా రైల్‌వన్‌లో రిజిస్టర్ అయితే ఆర్ వ్యాలెట్ యాక్సెస్ కావొచ్చు.

అన్ రిజర్వుడ్ టిక్కెట్లపై 3 శాతం రాయితీ

రైల్‌వన్ యాప్‌ని వినియోగించి అన్ రిజర్వుడ్, ప్లాట్‌ఫాం టిక్కెట్లను బుకింగ్ చేసుకొంటే రైల్వే శాఖ ప్రత్యేక రాయితీ కల్పిస్తోంది. మూడు శాతం క్యాష్‌బ్యాక్‌గా ఆర్ వ్యాలెట్‌లో జమ చేస్తుంది. దీని వల్ల రూ. 100 విలువ చేసే టిక్కెట్ బుకింగ్ చేసుకొంటే రూ.3 ఆర్ వ్యాలెట్‌లోకి వస్తాయి. అన్ రిజర్వుడ్ ఈ-టిక్కెట్ ద్వారా రైళ్లు, సీజన్ టిక్కెట్ తీసుకోవచ్చు. స్టేషన్‌కు దూరంలో నుంచి కూడా బుకింగ్ చేసుకోవచ్చు. అలానే స్టేషన్‌లో ఉన్నా ఈ యాప్ ద్వారా క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసి టిక్కెట్ బుకింగ్ చేసుకోవచ్చు. సీజన్ టిక్కెట్ రెన్యువల్ చేసుకొనే సదుపాయం కూడా ఉంది. రైలు ఎక్కే స్టేషన్, దిగిపోయే స్టేషన్ పేర్లు నమోదు చేయగానే ఏ ఏ మార్గాల్లో ప్రయాణించదలిచారో కనిపిస్తాయి. వాటిల్లో ఒకదానిని ఎంపిక చేసి బుకింగ్ చేసుకోవచ్చు. గరిష్ఠంగా నలుగురు ప్రయాణికులకు ఒక అన్‌రిజర్వుడ్ ఈ-టిక్కెట్ బుకింగ్ చేయొచ్చు. ఆర్‌వ్యాలెట్, యూపీఐ, క్రెడిట్/డెబిట్ కార్డులు, నెట్ బ్యాంకింగ్ ద్వారా నగదుని చెల్లించే అవకాశం ఉంది.



రైల్‌వన్ యాప్

సులభతరంగా రిజర్వ్‌డు టికెట్లు

స్లీపర్, సెకండ్ సిట్టింగ్, త్రీటైర్, త్రీటైర్ ఎకానమి, సెకండ్ ఏసీ, ఫస్టు ఏసీ, ఛైర్‌కార్ బోగీల్లో టిక్కెట్లను రిజర్వు చేసుకోవచ్చు. అలానే కనెక్టింగ్ జర్నీ, రైల్వేపాస్ రాయితీ, దివ్యాంగుల రాయితీ టిక్కెట్‌లను కూడా బుకింగ్ చేసుకొనే సదుపాయం ఉంది. ఐఆర్‌సీటీసీ రైల్ కనెక్టు యాప్‌లో వలే ఆటో అప్‌గ్రేడేషన్, కోచ్ నంబరు ప్రాధాన్యం, రిజర్వేషన్ ఛాయిస్ వంటివి ఎంపిక చేసుకోవచ్చు. మాస్టరు లిస్టుని కూడా తయారు చేసుకొని అందులో నుంచి ఎవరి పేర్లతో టిక్కెట్ బుకింగ్ చేసుకోవాలనేది నిర్ణయించుకొని సింగిల్ క్లిక్‌తోనే ప్యాసింజర్లను జత చేయవచ్చు. ప్లాట్‌ఫాం టిక్కెట్‌లను స్టేషన్ వెలుపల, స్టేషన్ లోపల నుంచి కూడా బుకింగ్ చేయొచ్చు.

మరికొన్ని సేవలు ఇలా...

ట్రైన్ నంబరు, పేరు నమోదు చేసి దాని షెడ్యూల్‌ని సెర్చ్ ట్రైన్ ఆప్షన్‌ని క్లిక్ చేయడం ద్వారా తెలుసుకోవచ్చు. అలానే రైలు ఎక్కే స్టేషన్, దిగాల్సిన స్టేషన్ పేర్లను నమోదు చేసి ఏఏ రైళ్లు ఆ మార్గంలో ఉన్నాయో శోధించొచ్చు. రన్నింగ్‌లో ఉన్న రైళ్ల వివరాలు పొందవచ్చు. రాబోయే 2 గంటల నుంచి 8 గంటల మధ్యన ఆ మార్గంలో ఏ రైళ్లు ఉన్నాయనేది కూడా తెలుసుకొనే అవకాశం ఉంది.

- రిజర్వేషన్ టిక్కెట్ పీఎన్‌ఆర్ స్థితిని తెలుసుకోవడానికి సులభతరమైన ఆప్షన్ ఇచ్చారు. పీఎన్‌ఆర్ నంబరుని నమోదు చేసి షో స్టేటస్‌ని క్లిక్ చేయగానే టిక్కెట్ కన్‌ఫర్మ్ అయిందా, ఇంకా వెయిట్ లిస్టులోనే ఉందా, అప్‌గ్రేడ్ అయితే ఏ తరగతి బోగీలోకి అప్‌గ్రేడ్ అయిందనే వివరాలు తెలుసుకోవచ్చు.
- ఇటీవల కాలంలో కోచ్ ఇండికేషన్ బోర్డులు సక్రమంగా పని చేయకపోతుండటంతో ఏ బోగి ఎక్కడికి వచ్చి ఆగుతుందనేది తెలియక ప్రయాణికులు ఆదుర్దా పడుతున్నారు. దీనికి పరిష్కారంగా కోచ్ పొజిషన్ తెలుసుకొనే అవకాశం కూడా రైల్‌వన్ యాప్ కల్పిస్తుంది. ట్రైన్ నంబరు, పేరు, స్టేషన్, ప్రయాణ తేదీని ఎంపిక చేసి షో కోచ్ పొజిషన్ క్లిక్ చేస్తే ఇట్టే ఆ వివరాలు తెలిసిపోతాయి.
- ట్రాక్ యువర్ ట్రైన్ ఆప్షన్ ద్వారా రైలుని రియల్ టైంలో ట్రాకింగ్ చేయొచ్చు. రైలు నంబరు, స్టేషన్ నమోదు చేస్తే ఎన్ని గంటలకు వస్తుంది, ప్రస్తుతం ఏ స్టేషన్ దాటింది, తర్వాతి స్టేషన్ పేరు, కరెంట్ మూవ్‌మెంట్, కోచ్ పొజిషన్ తెలిసిపోతుంది.
- ప్రయాణంలోనే ఫుడ్ ఆర్డర్ చేసుకోవడానికి కూడా రైల్‌వన్ యాప్‌లో అవకాశం కల్పించారు. పీఎన్‌ఆర్ నంబరు ఎంటర్ చేసి సెర్చ్ చేయగానే వివిధ రకాల ఫుడ్ ఐటెంలు కనిపిస్తాయి. వాటిని ఎంపిక చేసి ఆర్డర్ చేయగానే ఫుడ్ షెడ్యూల్ సమయానికి బెర్తు వద్దకు తీసుకొచ్చి అందజేస్తారు.
- రద్దు చేసుకొన్న టిక్కెట్‌లు, ప్రయాణం చేయని వాటికి నిబంధనల ప్రకారం రీఫండ్ ఫైల్ చేయొచ్చు.
- రైల్ మదద్ ఆప్షన్ ద్వారా ప్రయాణ సమయంలో సమస్యకు సంబంధించిన ఫొటో, వీడియో, ఆడియోని జత చేసి నివేదిస్తే.. ఆన్‌బోర్డు సిబ్బంది హాజరై సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొంటారు.
- ప్రయాణ సమయంలో ఎదుర్కొన్న అనుభూతిని ట్రావెల్ ఫీడ్‌బ్యాక్ ఆప్షన్ ద్వారా తెలియజేసే అవకాశం ఉంది.

ఇక సూపర్ ఫాస్ట్‌గా 'శబరి'

ఎక్స్‌ప్రెస్ నుంచి సూపర్ ఫాస్ట్‌గా అప్‌గ్రేడ్
రైల్వేబోర్డు ఆమోదం, మారనున్న కాలమానం
కొద్ది రోజుల్లోనే అమలులోకి

గుంటూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): నిత్యం గుంటూరు మీదగా సికింద్రాబాద్ - తిరువనంతపురం మధ్యన రాకపోకలు సాగించే శబరి ఎక్స్‌ప్రెస్ కొద్ది రోజుల్లోనే సూపర్‌ఫాస్టు ఎక్స్‌ప్రెస్‌గా మారబోతోంది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనని రైల్వేబోర్డు మంగళవారం ఆమోదించింది. దీని వల్ల ఈ రైలు కాలమాన పట్టికలోనూ మార్పులు జరగబోతున్నాయి. ప్రస్తుతం 17229 తిరువనంతపురం - సికింద్రాబాద్ శబరి ఎక్స్‌ప్రెస్ నిత్యం ఉదయం 6.45 గంటలకు బయలుదేరి మరుసటి రోజు వేకువజామున 4.39 గంటలకు చీరాల, 4.54కి బాపట్ల, 5.13కి నిడుబ్రోలు, 5.53కి తెనాలి, ఉదయం 6.29కి గుంటూరు, 7.10కి సత్తెనపల్లి, 7.40కి పిడుగురాళ్ల, 8.07కి నడికుడి, మధ్యాహ్నం 12.45కి సికింద్రాబాద్ చేరుకొంటుంది. సూపర్ ఫాస్ట్‌గా అప్‌గ్రేడ్ అయిన తర్వాత.. బోర్డు అనుమతించిన తేదీ నుంచి ఈ రైలు 20630 నంబరుగా ఉదయం 6.45 గంటలకు తిరువనంతపురంలో బయలుదేరి పైన పేర్కొన్న స్టేషన్లకు సుమారుగా గంట ముందే ప్లాట్‌ఫాం వద్దకు వస్తుంది. మరుసటి రోజు ఉదయం 11 గంటలకు సికింద్రాబాద్ చేరుకొంటుంది. తద్వారా ఈ రైలు గంటా 45 నిమిషాల ప్రయాణ వేగం పెరుగుతుంది.

ఇదే విధంగా.. 17230 సికింద్రాబాద్ - తిరువనంతపురం శబరి ఎక్స్‌ప్రెస్ నిత్యం మధ్యాహ్నం 12.20 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2.54కి నడికుడి, 3.14కి పిడుగురాళ్ల, 3.40కి సత్తెనపల్లి, సాయంత్రం 4.59కి గుంటూరు, 5.44కి తెనాలి, 6.04కి నిడుబ్రోలు, 6.24కి బాపట్ల, 6.39కి చీరాల, మరుసటి రోజు సాయంత్రం 6.05కి తిరువనంతపురం చేరుతుంది. బోర్డు అనుమతించిన తేదీ నుంచి ఈ రైలు 20629 నంబరుగా మధ్యాహ్నం 2.35కి సికింద్రాబాద్‌లో బయలుదేరుతుంది. అంటే దాదాపుగా ప్రస్తుతం ప్రయాణిస్తున్న కాలమానపట్టిక కంటే రెండు గంటల ఆలస్యంగా పైన పేర్కొన్న స్టేషన్లకు చేరుకొని మరుసటి రోజు సాయంత్రం 6.20కి తిరువనంతపురం చేరుకొంటుంది. ఈ రైలుకు ప్రైమరీ మెయిన్‌టేనెన్స్ ఇప్పటి వరకు తిరుపతి ఉండగా దీనిని తిరువనంతపురం సెంట్రల్‌కు మార్చబోతున్నారు. అలానే సెకండరీ మెయిన్‌టేనెన్స్‌ని సికింద్రాబాద్‌కు మారుస్తున్నారు. ఈ కారణంగా కాలమాన పట్టికలో మార్పులు చేశారు.

మనం రోడ్డు వెంట నడుచుకుంటూ అలా వెళ్తుంటే పక్కనే దుకాణాల్లో.. పొంగిన పూరీలు, బోండాలు, ఫ్రైడ్ రైస్, మంచూరియా,సమోసాలు కనబడతాయి. వాటిని చూడగానే ఆకలి పుట్టుకొస్తుంది. కానీ, ఆ ఆహార పదార్థాలను ఎలాంటి నూనెతో తయారు చేశారో మనం తెలుసుకోలేం. మన శరీరాన్ని హరించే ఆహారాన్ని తీసుకుంటున్నామనే.. విషయాన్ని గుర్తించలేకపోతున్నాం.

నూనెలు సలసల ఆరోగ్యం విలవిల

- గుంటూరులో ఓ యువతి ఆహారం జీర్ణం కాలేదని జీజీహెచ్‌కు వెళ్లింది. వైద్య పరీక్షల అనంతరం స్ట్రీట్ ఫుడ్ తినడంతో ఆరోగ్య సమస్యలు వచ్చాయని వైద్యులు నిర్ధారించారు. కల్తీ నూనె, మసాలాలు, బేకరీ పదార్థాలు తీసుకోవడం తగ్గించాలని వైద్యులు సూచించారు.
- పెళ్లి రోజు అని.. ఓ ఉద్యోగి సహచరులతో కలిసి నగరంలో ఓ హోటల్‌కు వెళ్లారు. పలు రకాల ఆహార పదార్థాలు తిన్నారు. రెండవ రోజు వారు అస్వస్థతకు గురయ్యారు. ఆస్పత్రికి వెళ్లగా ఫుడ్ పాయిజన్ అయ్యిందని చెప్పారు.

- పదే పదే కాగుతున్న నూనెతో ఆరోగ్యానికి చేటు
- నిబంధనలు పట్టించుకోని హోటళ్లు, స్ట్రీట్ ఫుడ్ వ్యాపారులు
- తనిఖీలు చేయని ఆహార నియంత్రణ అధికారులు



గుంటూరు(తూర్పు), జూలై 8(ఆంధ్రజ్యోతి): రోజురోజుకి వంట నూనెల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ ధరలతో హోటల్స్ నడపడం కష్టతరంగా మారుతోంది. దీంతో వ్యాపారులు లూజు, కల్తీ నూనెలను వాడటం మొదలు పెట్టారు. పైగా పదే పదే నూనెను వినియోగిస్తున్నారు. ఒక వైపు కల్తీ, మరో వైపు పదే పదే మరిగించడంతో ఆ నూనె విషపూరితంగా మారుతోంది. వాటితో తయారు చేసిన ఆహార పదార్థాలు తిని ప్రజలు.. రోగాల భారిన పడుతున్నారు.

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో గతంలో ఆయిల్ మిల్లులపై అధికారులు దాడులు చేశారు. వంట నూనెల్లో 50 శాతానికి పైగా పత్తి నూనె కలుపుతున్నారనే విషయాన్ని గుర్తించారు. అధికారులు శాంపిల్స్‌ను సేకరించి, పరీక్షలకు పంపారు.

● అన్ని సమయాల్లో....అదే నూనె

స్ట్రీట్ ఫుడ్ వ్యాపారులు ఆహార పదార్థాలను అన్ని వేళల్లో అందుబాటుల్లో ఉంచుతున్నారు. ఒక సారి పొయ్యిపై పాత్రలో పెట్టిన నూనె సాయంత్రం వరకు కాగుతూనే ఉంటోంది. ముఖ్యంగా మందు బాబులు అధికంగా మంసాహారాన్ని తీసుకుంటారు. దీంతో మద్యం కంటే కల్తీ నూనెతో తయారు చేసిన ఆహార పదార్థాలు వారి ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తాయనే విషయాన్ని మత్తులో గమనించలేకపోతున్నారు.


రోగాలు ఇలా వస్తాయి

ఒకసారి ఉపయోగించిన వంట నూనెను.. మళ్లీ వినియోగించడం ఆరోగ్యానికి చేటు కలిగిస్తుంది. మోతాదుకు మించి మరిగిన నూనెలో టీపీసీ(టోటల్ పోలార్ కౌంట్) 25 శాతానికి మించి ఉంటే శరీరానికి హానికరంగా మారుతుంది. అలాంటి నూనెతో ఆహార పదార్థాలు వండితే శరీరంలో అధికంగా ఫ్రీ రాడికల్స్ పెరిగిపోతాయి. నూనె రంగు, రుచి మారిపోతుంది. అడుగున నల్లటి పదార్థం తయారై ఆమ్లం ఆధికమవుతుంది. కొన్ని నూనెల నిల్వ ద్వారా విష పదార్థాలు ఏర్పడుతాయి. ఊబకాయం, గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్, రక్తహీనత, బాలికల్లో సరైన సమయంలో పీరియడ్స్ రాకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి.

తనిఖీలు ఎక్కడ?

ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటల్స్ స్ట్రీట్ ఫుడ్ దుకాణాల్లో ఆహార నాణ్యతపై తనీఖీలు చేయడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్నెల్లకు ఒకసారి కూడా తనిఖీలు చేస్తున్న దాఖలాలు లేవని రికార్డులు చెబుతున్నాయి. పండుగ, మీడియాలో కథనాలు వచ్చినప్పుడు.. తూతు మంత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. గతంలో తనిఖీలు, అటుపై జేసీ ఆధ్వర్యంలో కేసులు విచారించి.. జరిమానాలు విధించేవారు. అవి ప్రస్తుతం కానరాకపోవడంతో.. కల్తీ యథేచ్ఛగా జరిగిపోతోంది. కబేళాలకు తరలించే పశువుల ఎముకల పిండిని కూడా నూనెలో కలుపేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

తనిఖీలు ముమ్మరం చేస్తాం



కల్తీ నూనె, ఇతర ఆహార పదార్థాలపై నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నాం. ప్రజలు కూడా సహకరించి కల్తీపై సమాచారం ఇవ్వాలి. కల్తీ అని రుజువైతే జరిమానా, జైలుశిక్ష, ప్రవర్తన మార్చుకోకపోతే నగర బహిష్కరణ చేస్తాం.

-ఎన్.పూర్ణచంద్రరావు, జిల్లా జాయింట్ ఫుడ్ కంట్రోలర్, గుంటూరు

తెలుగు భాషను సుసంపన్నం చేసే సంస్కృతి రావాలి

ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమి చైర్మన్ ఆలపాటి సురేష్



బాపట్ల, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మీడియాలో తెలుగు భాషను సుసంపన్నం చేసే సంస్కృతి రావాలని.. దీని కోసం ప్రెస్ అకాడమి పటిష్ఠమైన చర్యలు తీసుకుంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమి చైర్మన్ ఆలపాటి సురేష్ తెలిపారు. బాపట్ల మండలం సూర్యలంక రోడ్డులోని సన్నీ రిసార్ట్స్ ఆవరణంలో మంగళవారం నిర్వహించిన పాత్రికేయుల శిక్షణతరగతులలో పాల్గొనేందుకు విచ్చేసిన ఆయన విలేకరులతో మాట్లాడారు. మీడియా రంగంలో వాస్తవాల్ని వక్రీకరించే విధానాలు ఉండరాదన్నారు. దీని కోసం ఒక నిర్మాణాత్మకమైన అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. చాలా సందర్భాలలో మీడియాలో వస్తున్న కొన్ని కథనాలు ప్రజల్ని పక్కదోవ పట్టించే విధంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అన్నీ గ్రామీణ ప్రాంతాలలో విలేకరులకు శిక్షణ తరగతులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. త్వరలోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో ప్రెస్ అకాడమికి కొత్త ఒరవడిని తీసుకొచ్చేందుకు కృషి జరుగుతుందని తెలిపారు. తెలుగుభాష కనుమరుగై పోతున్న పరిస్థితులలో దానిని పరిరక్షించే బాధ్యత ప్రెస్ అకాడమి తీసుకుంటుందన్నారు. తెలుగుభాషకు ఉన్న ప్రాధాన్యతను తెలియజేయటంతోపాటు మీడియా రంగంలో తెలుగు భాషకు అత్యధిక ప్రాధాన్యత నిచ్చే ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో పత్రికా రంగం కత్తిమీద సాములాంటిదని తెలిపారు. సమాజంలో జరుగుతున్న ప్రజా సమస్యలపై పనిచేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. ప్రధానంగా క్రైమ్, రాజకీయ, మానవీయ కోణంలో రాసే కథనాలకు ప్రజాదరణ లభిస్తుందన్నారు. స్వయంగా సంఘటన స్థలాలకు వెళితే పూర్తి సమాచారంతో వార్తలు రాయటానికి అవకాశం ఉంటుందన్నారు. విషయపరిజ్ఞానం పెరుగుతుందన్నారు. ఆ దిశగా ప్రయత్నాలు చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు అని ఆయన తెలిపారు.

ఆపరేషన్ సేవ్ క్యాంపస్ జోన్

● విద్యా సంస్థల పరిసర దుకాణాల్లో విస్తృత తనిఖీలు


విద్యాసంస్థల పరిసరాల్లోని దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

గుంటూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): విద్యా సంస్థల పరిసరాల్లో గంజాయి కట్టడికి ఈగల్ విభాగం నడుం బిగించింది. 'ఆపరేషన్ సేవ్ క్యాంపస్ జోన్' నినాదంతో విద్యా సంస్థల పరిసరాలను డ్రగ్స్ రహితంగా చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలతో.. ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ మార్గ నిర్దేశంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ నేతృత్వంలో మంగళవారం నుంచి ఈ నెల 12 వరకు జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో తనిఖీలు ప్రారంభించారు. మొదటి రోజు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు స్కూల్స్, కళాశాలలకు వంద మీటర్ల దూరంలో ఉన్న దుకాణాలు, బడ్డీ కొట్లు, కిరాణా షాపుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పొగాకు ఉత్పత్తులు, గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. యువత భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల విక్రయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. పాఠశాలలు, కాలేజీల సమీపంలో చట్ట విరుద్ధ కార్యకలాపాలపై నిరంతరం ప్రత్యేక దాడులు కొనసాగుతాయని తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాలు నిల్వ చేసినా, విక్రయించినా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యా సంస్థల పరిసర షాపుల యజమానులు తమ సామాజిక బాధ్యతను గుర్తించి.. "ఈ షాపులో సిగరెట్లు, మత్తు పదార్థాలు అమ్మబడవు" అనే బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కాలేజీల యాజమాన్యం విద్యార్థుల నడవడికపై పర్యవేక్షణ కొనసాగించాలని కోరారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారినట్లు తెలిస్తే.. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. వారిని డీ-అడిక్షన్ కేంద్రాలకు తరలించి అవసరమైన మార్గదర్శనం అందిస్తామని తెలిపారు. ప్రజలు ఈ లక్ష్య సాధనలో పూర్తి సహకారం అందించాలని ఎస్పీ కోరారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

10న కోటప్పకొండ గిరిప్రదక్షిణ

నరసరావుపేట టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): గురుపౌర్ణమి సందర్భంగా ఈ నెల 10వ తేదీన ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి గిరి ప్రదక్షిణ జరుగుతుందని కోటప్పకొండ గిరి ప్రదక్షిణ సేవా సమితి అధ్యక్షుడు అనుమోలు వెంకయ్య చౌదరి మంగళవారం తెలిపారు. గిరి ప్రదక్షిణ ఉదయం 5 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. గిరి ప్రదక్షిణ చేసే భక్తులకు ఘాట్‌రోడ్డు వద్ద విజయగణపతి దేవాలయం వద్ద అల్పాహారం ఏర్పాటు చేశామన్నారు. దారిలో తాగునీటి సదుపాయం ఏర్పాటు చేశామని వివరించారు.

రెండు గ్యాస్ సిలిండర్‌ల చోరీ

చిలకలూరిపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో సర్వీస్ రోడ్డులో పాత బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద రోడ్డు పక్కన నివాసమున్న సుగుణమ్మ అనే మహిళ ఇంట్లో సోమవారం రాత్రి చోరీ జరిగింది. రెండు గ్యాస్ సిలిండర్‌లు, రూ.10 వేలు నగదు, 15 చీరలు దోచుకెళ్లారు. బాధితురాలు సుగుణమ్మ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత అదృశ్యం

నరసరావుపేట లీగల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): వివాహిత అదృశ్యమైన ఘటన ఈ నెల నాలుగో తేదీన మొదటి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రొంపిచర్ల మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతితో అదే మండలంలోని మరో గ్రామానికి చెందిన యువకుడికి నెల క్రితం వివాహమైంది. వీరు ఈ నెల 4న పట్టణంలో సినిమా చూసేందుకు వచ్చారు. అనంతరం వారి స్వగ్రామానికి వెళ్తూ పట్టణంలోని శివుని బొమ్మ వద్ద స్వీట్స్ కొనడానికి ఆగారు. ఈ యువకుడు తాను టాయిలెట్‌కు వెళ్లి షాప్ వద్దకు తిరిగి వచ్చేసరికి అతని భార్య కనిపించలేదు. మేరకు ఈ నెల 7న ఆ యువకుడు మొదటి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

క్లుప్తంగా...

● చిలకలూరిపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): హర్యానాలోని గురుగ్రామ్‌లో జరిగిన రెండు రోజుల జాతీయస్థాయి సదస్సులో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీని మంగళవారం పలు పార్టీల నాయకులు కలిసి సత్కరించారు.

● నరసరావుపేట: అమరావతి మహా చైత్యం, నాగార్జునకొండ ఐలాండ్ మ్యూజియం, అనుపు, భట్టిప్రోలు, ఉండవల్లి కేవ్స్ పర్యాటక కేంద్రాల్లో 15 నుంచి 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షుడు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కోరారు. భారత ప్రభుత్వ కేంద్ర పురావస్తుశాఖ అదనపు డైరెక్టర్ జనరల్ ఆనంద్ మత్కర్‌కు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు.

● చిలకలూరిపేట: ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని విద్యాసంస్థలకు సమీపంలో అర్బన్ సీఐ పి.రమేష్ ఆధ్వర్యంలో పట్టణ పోలీసులు ఆకస్మిక తనిఖీలు జరిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు షాపులలో పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలపై ఈ తనిఖీలు చేశారు.

● వినుకొండ టౌన్: ఈ నెల 10వ తేదీన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

● వినుకొండ టౌన్: పూజా కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా వీక్షించేలా లైవ్ స్ట్రీమింగ్ డివైస్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు హైదరాబాద్‌కు చెందిన డ్రోనికా ఇన్నోవేషన్స్ కంపెనీకి చెందిన గట్టుపల్లి అశోక్‌కుమార్ తెలిపారు. హనుమాన్‌నగర్‌లోని శ్రీసంతాన వేణుగోపాలస్వామి దేవస్థానంకు ఈ పరికరాలను అందజేశారు.

● నరసరావుపేట లీగల్: పట్టణంలోని ప్రకాష్ నగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట మొదటి పట్టణ సీఐ ఎంవీ చరణ్ విజేతలతో ప్రమాణ స్వీకారం చేయించారు.

● బొల్లాపల్లి: మండలంలోని వెల్లటూరులో పూడికతీత పనులను పంచాయతీ అధికారులు ప్రారంభించారు. ఎన్నో సంవత్సరాలుగా పేరుకుపోయిన మురుగును తొలగించి, దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు.

● నూజెండ్ల: పండ్ల మొక్కలతో రైతులకు అధిక ఆదాయం వస్తుందని ఏపీవో ఆంజనేయరాజు అన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా వందశాతం రాయితీపై పండ్ల మొక్కలను మంగళవారం అందజేసి రైతుల పొలాల్లో నాటించారు.

● నూజెండ్ల: మండల కేంద్రం నూజెండ్లలో శివ శక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో రెండు వందల మందికి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వీర్ల వెంకట స్వామి, టీడీపీ నాయకులు లగడపాటి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

● నూజెండ్ల: ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఈ నెల 10వ తేదీన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం పండుగలా నిర్వహించాలని ఎంఈవో ఎం.రవిచంద్ర తెలిపారు. విద్యార్థి విద్యాప్రగతి, క్రీడాప్రగతి, వ్యక్తి ఆరోగ్య అంశాలతో కూడిన వివరాలను తెలియజేయాలన్నారు.

● బొల్లాపల్లి: మండలంలోని బొల్లాపల్లి, వెల్లటూరు గ్రామాల్లో పశుగ్రాసం వారోత్సవాలు మంగళవారం నిర్వహించారు. పశు వారోత్సవాల్లో భాగంగా మేలైన పశు గ్రాసం, సాగు పోషక విలువల గురించి రైతులకు పశు వైద్యాధికారి డాక్టర్ కవిత, సహాయ సంచాలకులు ఈపూరు డాక్టర్ శ్రీనివాస మూర్తి రైతులకు వివరించారు.

ప్రమాదకరంగా కొంకేరు వాగు వంతెన



వంతెన కింద శిథిలమైన గోడలు

కొత్తలూరు (శావల్యాపురం) జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఎన్నోఏళ్ళ క్రితం నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరి ప్రమాదాలకు నిలయంగా మారడంతో ప్రయాణికులు ఆందోళనతో బిక్కు బిక్కుమంటూ ప్రయాణిస్తున్నారు. మండలంలోని కొత్తలూరును ఆనుకొని ఉన్న కొంకేరు వాగుపై 35ఏళ్ళ క్రితం వంతెన నిర్మించారు. కొంకేరువాగుపై మొదట చప్టాను నిర్మించగా దాని పైనుంచి నిత్యం నీరు ప్రవహిస్తుండడంతో చప్టాపై పాచిపట్టి నడుచుకొంటూ వెళ్ళే ప్రయాణికులు జారికిందపడుతున్నారు. దాంతో చప్టాపైనే వంతెన నిర్మించారు. కానీ వంతెన తక్కువ ఎత్తులో కట్టడంతో వర్షాకాలంలో ఎక్కువగా వర్షం కురిసిన ప్రతిసారీ వర్షపునీరు



కొత్తలూరు వద్ద రెయిలింగ్ లేని వంతెన

ప్రయాణికుల్లో ఆందోళన

వంతెన పైనుంచి ప్రవహిస్తోంది. వర్షం తగ్గిపోయి వంతెనపై నీటిఉధృతి తగ్గే వరకు ప్రయాణికులు ఆమార్గం గుండా ప్రయాణించలేని పరిస్థితి నెలకొంది. వంతెన కింద నిర్మించిన గోడకు పెట్టిన కంకరు రాళ్ళు ఒక్కొక్కటిగా ఊడిపోతుండడంతో వంతెన బలహీన పడుతోంది. ఎక్కువ బరువైన వాహనాలు వంతెనపై నుంచి తిరిగేటప్పుడు వంతెన ఎప్పుడు కూలిపోతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



వర్షాకాలంలో వంతెనపై ప్రవహిస్తున్న నీరు (ఫైల్‌ఫొటో)

నల్గొండ తండా నుంచి అద్దంకి నార్కెట్‌పల్లి హైవేని చేరుకొనేందుకు ఈపూరు, శావల్యాపురం మండలాల్లోని వివిధ గ్రామాల నుంచి వందలకొద్దీ వాహనాలు ఈ మార్గం గుండానే వెళుతుంటారు. ఈ మార్గంలో నాలుగు వరుసల రోడ్డును నిర్మించి అభివృద్ధి చేసేందుకు గతంలో ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించి మధ్యలో నిలిచిపోయింది. కొంకేరువాగుకు అదనపు నీరు ఎక్కువగా వచ్చి చేరుతుండడంతో నీటిఉధృతి కూడా ఎక్కువగా ఉంటుంది. వంతెన శిథిలావస్థకు చేరడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు న్నందున ఉన్నతాధికారులు స్పందించి కొంకేరు వాగుపై కొత్త వంతెనను నిర్మించి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

పేదరికం లేని సమాజం కోసమే పీ-4

● 63,912 బంగారు కుటుంబాల గుర్తింపు
● కలెక్టర్ అరుణ్ బాబు

నరసరావుపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక అంతరాలను రూపుమాపి.. పేదరికం లేని సమాజం నిర్మించాలన్నదే పీ-4 కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 63,912 అతి పేద కుటుంబాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. కలెక్టరేట్‌లో మంగళవారం జరిగిన పీ-4 సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్న 10శాతం ధనికులు మార్గదర్శకులై.. అత్యంత పేదలైన 20శాతం బంగారు కుటుంబాలకు చేయూతనిచ్చి, అభివృద్ధి దిశగా నడిపించడమే పీ-4 ఉద్దేశమన్నారు. స్వర్ణాంధ్ర-2047 విజన్.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించడంలో పారిశ్రామికవేత్తలు సహకరించాలని కోరారు. ఆసక్తి గల మార్గదర్శకులు పీ-4 వెబ్‌సైట్‌లో నమోదై.. జిల్లాలో గుర్తించిన కుటుంబాలు, గ్రామాలను దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో పారిశ్రామికవేత్తలు ఆగస్టు 15వ తేదీ లోపు బంగారు కుటుంబాలను ఆదుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా యంత్రాంగం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు పెద్దఎత్తున ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుచేసే వారికి రాయితీలతో పాటు, యూనిట్ల స్థాపనలో సాంకేతిక మద్దతు కూడా అందిస్తామని కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో ఏటా వృద్ధిరేటు 15శాతం సాధించేలా కృషిచేయాలని సూచించారు. సమావేశంలో జేసీ సూరజ్ ధనుంజయ్ గనోరే, డీఆర్‌వో ఏకా మురళి పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ అరుణ్‌బాబు, జేసీ సూరజ్, డీఆర్‌వో మురళి

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి

చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

ఈపూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు కష్టపడుతోందని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని బొమ్మరాజుపల్లిలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ముందుగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నదీ లేనిదీ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రావర్ల జగ్గారావు, తిరుమలశెట్టి బాలయ్య, అయినాల కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ రామయ్య, కాటం కోటేశ్వరరావు, నర్రా కిషోర్, చాపల మల్లయ్య, కె.శ్రీహరి, సర్పంచ్ గోనుగుంట్ల శ్రీనివాసరావు, గోపు వీరాంజి, బొల్లా సుబ్బారావు, మీసాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



కరపత్రాలు అందజేస్తున్న జీవీ ఆంజనేయులు



సంక్షేమ పథకాలపై కరపత్రాలను పంచుతున్న గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల తదితరులు

పండ్ల మొక్కల సాగుతో ఆర్థిక అభివృద్ధి: జీవీ

ఈపూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన ఈపూరు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పంట మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఏపీడీ బూసిరెడ్డి, ఏపీవో పుష్పరాజు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రావర్ల జగ్గారావు, అయినాల కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బైరడుగు రామయ్య, తిరుమలశెట్టి బాలయ్య, నర్రా కిషోర్, గోనుగుంట్ల శ్రీనివాసరావు, గోపు వీరాంజనేయులు, బొల్లా సుబ్బారావు, ముసలయ్య, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట: గ్రంథాలయ పరిషత్ చైర్మన్ కోటేశ్వరరావు

నరసరావుపేట టౌన్ 8 (ఆంధ్రజ్యోతి): సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని 20, 21వ వార్డులో 'సుపరిపాలన - తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో తెలుగుదేశం పార్టీ నెరవేర్చిన హామీలు, రాబోయే రోజుల్లో అమలు చేసే పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తామని భరోసా కలిగించారు. కార్యక్రమంలో వాసిరెడ్డి రవి, తెలుగుదేశం పార్టీనాయకులు శ్రీనివాసరావు, వెంకాయమ్మ, గాదెల రాఘవరావు, బ్రహ్మయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ మన్నాన్ షరీఫ్, క్లస్టర్ ఇంచార్జ్ రావెల నాగేశ్వరావు, గట్టుపల్లి సత్యనారాయణ, దుగ్గెంపూడి వీరయ్య చౌదరి, వనమా శివ, రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి పొనుగోటి శ్రీనివాసరావు, పూదోట వంశి, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి

నరసరావుపేట రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి పేదల గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.కార్యక్రమంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షుడు, పట్టణ, మండలాల అధ్యక్షుడు, జడ్పీటీసీలు ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్చార్జిలు, మహిళా నాయకులు, కార్యకర్తలు వందలాదిగా పాల్గొన్నారు.

● వినుకొండ: డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76జయంతిని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వైసీపీ పీఏసీ మెంబరు, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కార్యకర్తలతో కలిసి ఫైర్ ఆఫీస్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైద్యశాలలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● యోగివేమారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఆరె శివారెడ్డి, అమ్మిరెడ్డి అంజిరెడ్డి, పగడాల వెంకటరామిరెడ్డి, పెద్దిరెడ్డి సుధాకరరెడ్డి, వై.రామిరెడ్డి, ఎం.వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● చిలకలూరిపేట: వైసీపీ పట్టణ శాఖ అధ్యక్షులు షేక్ దరియావలి, జిల్లా యూత్ విభాగం అధ్యక్షుడు కందుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రి విడదల రజిని నివాసంలో ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కటింగ్ కార్యక్రమం, బైక్ ర్యాలీ, రక్తదాన శిబిరం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ వైయస్ చిత్రపటానికి పార్టీ నాయకులు ఏం రాధాకృష్ణ, ఇంటూరి భవానీ వెంకటేష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తదితరులు

దళితుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి

● ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్

నరసరావుపేట టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): దళితుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ తెలిపారు. పల్నాడు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలో ఏర్పాటుచేసిన ఎస్సీ కాంప్లెక్స్ లోన్స్ తీసుకున్న లబ్ధిదారుల అవగాహన సదస్సులో ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ పాల్గొని మాట్లాడుతూ దళితులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలన్న దృఢ సంకల్పంతో పనిచేసే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం మాత్రమే అన్నారు. అనంతరం కుమార్‌ను దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఏఈవోలు ఈశ్వరయ్య, రాజేంద్రప్రసాద్, శ్రీనివాసరావు, పల్నాడు జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులు, వివిధ ఎస్సీ సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మించాలని ఎంపీకి వినతి

రొంపిచర్ల, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాచవరం నుంచి బెహరావారిపాలెం వెళ్లే దారిలో ఉన్న వంతెన నిర్మాణం చేపట్టాలని దళిత బహుజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోదా రమేష్ కుమార్, ఎంపీ కృష్ణ దేవరాయలును కోరారు. నరసరావుపేటలోని ఎంపీ కార్యాలయంలో మంగళవారం ఆయనను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ రహదారిలో రెడ్డిపాలెం వెళ్ళే పాఠశాల విద్యార్థులు నిత్యం వెళ్తుంటారని పేర్కొన్నారు. వర్షాలు కురిసినప్పుడు రెండు మూడు రోజులు రాకపోకలు నిలిచి పోతాయన్నారు. మాచవరం నుంచి రొంపిచర్ల, విప్పర్ల, చేజర్ల, కొత్తపల్లి, కుంకలగుంట వెళ్ళే వారికి ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. తగిన నిదులు మంజూరు చేసి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు.



ఎంపీకి వినతిపత్రం అందిస్తున్న రమేష్ కుమార్



విద్యార్థులతో మాట్లాడుతున్న ఫుడ్ కమిషన్ సభ్యురాలు దేవి

కావూరులో ఫుడ్ కమిషన్ సభ్యురాలి తనిఖీ

చిలకలూరిపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మండలం కావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు జి.దేవి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను ఆమె పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి సదుపాయాలపై ఆరా తీశారు. విద్యార్థులు రాగి జావ రుచిగా ఉండటం లేదని, అన్నం సరిగ్గా ఉడకడం లేదని ఫిర్యాదు చేశారు. విద్యార్థుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించిన ఆమె జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, స్కూలు హెచ్ఎం ప్రసాద్‌తో మాట్లాడారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో లోపాలను సరిదిద్దాలని, భవిష్యత్తులో ఇలాంటి ఫిర్యాదులు రాకుండా వ్యవహరించాలని సూచించారు. అనంతరం స్కూల్ డ్రాప్ ఓట్స్‌పై ఆరా తీశారు. చదువుల్లో వెనకబడిన విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించి పలు సూచనలిచ్చారు.

కత్తితో పరస్పర దాడులు... ఒకరికి తీవ్ర గాయాలు

వినుకొండ టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఆర్కెస్ట్రా ఈవెంట్స్ డబ్బులు పంపిణీలో ఒకే రూమ్‌లో ఉన్న ఇద్దరి మధ్య వివాదం చెలరేగి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న సంఘటన మంగళవారం సాయంత్రం ముట్లగుంట కాలనీలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒకే రూమ్‌లో నివాసం ఉంటున్న షబ్బీర్, దరియా డబ్బుల విషయంలో మనస్పర్థలు కారణంగా కత్తులతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ దాడిలో షబ్బీర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ షామీర్ భాష, సత్యనారాయణలు సంఘటన ప్రాంతానికి చేరుకొని క్షతగాత్రులను వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం బంధువులు ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించినట్లు సమాచారం. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అగ్ని ప్రమాదంలో మూడు పూరిళ్లు దగ్ధం

బొల్లాపల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సరికొండపాలెంలో ప్రమాదవశాత్తూ జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు పూరిళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాదంలో గ్రామానికి చెందిన దాచి బ్రహ్మయ్య, అనీల్, పాపయ్యలకు చెందిన గృహాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. ఈ అగ్ని ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితులు తెలిపారు. ప్రమాదంలో 20క్వింటాళ్ళ బియ్యం, పది క్వింటాళ్ళ సజ్జలు, వంట సామగ్రి, పది తులాల బంగారం, గృహోపకరణాలు, దుస్తులు అగ్నికి ఆహుతైనట్లు బాధితులు తెలిపారు. కట్టుబట్టలతో మిగిలామని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు. సకాలంలో వచ్చి అగ్నిమాపక దళం వచ్చి మంటలను ఆర్పి వేశారు.

మేలైన పశుగ్రాసంతో అధిక పాల ఉత్పత్తి: శ్రీరాములు

వినుకొండ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మేలైన పశుగ్రాసంతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని వినుకొండ ఏరియా పశువైద్యశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ నేలవల్లి శ్రీరాములు తెలిపారు. పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరిగే వారోత్సవాల్లో భాగంగా మండలంలోని పెదకంచర్లలో మంగళవారం వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ ప్రతిఒక్క రైతు పశుగ్రాసాలను సాగు చేసుకోవడం ద్వారా పాడి రైతులకు 20 నుంచి 30 శాతం అధికంగా పాల దిగుబడి సాధించవచ్చన్నారు. గ్రామంలో 2500 జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ పి.అమీర్‌బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ సేఫ్ క్యాంపస్

నరసరావుపేట లీగల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్‌సేఫ్ క్యాంపస్‌లో భాగంగా జిల్లావ్యాప్తంగా పల్నాడు జిల్లా పోలీసులు మంగళవారం స్కూళ్లు, కాలేజీలకు సమీపంలో ఉన్న షాపులలో పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని స్కూళ్లు, కాలేజీలకు 100గజాల సమీప దూరంలో ఉన్న షాపులు, దుకాణాలలో పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలు ఇతర నిషేధిత మత్తు పదార్థాల అమ్మకాలపై, స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

విశ్రాంత ఉద్యోగికి టోకరా

నరసరావుపేట లీగల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి), విశ్రాంత ఉద్యోగికి టోకరా వేసి రూ.20,000 నగదును డ్రా చేసుకున్న ఘటన జూన్ 30న పట్టణంలోని అరండల్‌పేటలో చోటుచేసుకుంది. ఈ మేరకు మంగళవారం బాధితుడు పట్టణంలోని ప్రకాష్‌నగర్‌కు చెందిన సయ్యద్ షమీవుల్లా మొదటి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. షమీవుల్లా గత నెల 30వ తేదీన పట్టణంలోని అరండల్‌పేటలోని ఇండియన్ బ్యాంక్ వద్ద ఉన్న ఏటీఎంలో రూ.30000 నగదు తీశాడు. వెనకనుంచి పిన్ నెంబరు గమనించి సమీవుల్లాకు టోకరా వేసి ఏటీఎం కార్డు తీసుకుని వేరేకార్డు చేతిలో పెట్టాడు. అనంతరం ఆ యువకుడు పట్టణంలోని వేరే ప్రాంతంలో రూ.20వేల నగదును డ్రా చేశాడు. మెసేజ్‌లో దీన్ని గమనించిన బాధితుడు సమీవుల్లా మొదటి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయ విధానంతో రైతులకు మేలు: డీపీఎం

యడ్లపాడు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమలకుమారి మంగళవారం ఉన్నవ గ్రామాన్ని సందర్శించారు. ప్రకృతి వ్యవసాయ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు కుర్రా వేణు 22 ఎకరాల్లో సాగుచేస్తున్న బహుళ పంటల్ని ఆమె పరిశీలించారు. మహిళా రైతు కోటేశ్వరమ్మ ఏటీఎం మోడల్ వ్యవసాయంపై వివరించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

వినుకొండ టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నరగాయపాలెం, వెంకుపాలెం గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి వరలక్ష్మి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నరగాయపాలెం విస్తరణ అధికారి భార్గవి, గ్రామ పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

● రొంపిచర్ల: రైతులు వ్యవసాయ అధికారుల సూచనలను పాటించాలని ఏవో శివ లలిత తెలిపారు. మంగళవారం మండలంలోని తుంగపాడు, అన్నవరం గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈవో వెంకటరావు, వీఏవో అగస్టస్, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

● చిలకలూరిపేట: చిలకలూరిపేట మండలం గోవిందపురం, కమ్మవారిపాలెం గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఏవో సీహెచ్ సరిత, గ్రామ పెద్ద గుత్తా వెంకటేశ్వర్లు, ఏఇవో ప్రవీణ్, గోపి పాల్గొన్నారు.

● నూజెండ్ల: వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం స్థానిక రైతు సేవా కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో ఏ ఆంజనేయులు నాయక్, సర్పంచ్ వీర్ల వెంకట స్వామి, ఏఈవో ఎలిషా, రైతులు పాల్గొన్నారు.

● ఈపూరు: మండలంలోని అగ్నిగుండాల, ఓడిజర్ల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్ రామారావు, ఉద్యాన శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

● యడ్లపాడు: మండలంలోని సందెపూడిలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. నీటి పొదుపు పద్ధతులు, జీవన ఎరువుల వినియోగంపై రైతులకు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఏరువాక శాస్త్రవేత్త ఎం.నగేష్, ఏఈవోలు బి.జీవన్ నాయక్, ఎం.ప్రసన్నకుమార్, ఎంపీఈవో నాగవర్దన్ పాల్గొన్నారు.